

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

ఐదుగురు వీసీల రాజీనామా 11

ద్వారంపూడి అడ్డాగా కాకినాడ పోర్టు
- సమీక్షలో మంత్రి నాదెండ్ల ఆగ్రహం 10

# పోలవరానికి జగనే శాపం




- పూర్తి కథనం 2,3లో..




- పూర్తి కథనం 8,9లో..

రాష్ట్ర జీవనాడి పోలవరానికి పెను శాపమయ్యాడు జగన్. ఈ ఏడాదిలోనే ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామంటూ నాలుగేళ్లపాటు చట్టసభనే నిస్సిగ్గుగా మభ్యపెట్టిన విధ్వంస పాలకుడు - నవ్యాంధ్రకు ఆర్థిక దిక్సూచి అయిన పోలవరాన్ని నట్టేట ముంచాడు. వేలకోట్ల ప్రజాధనాన్ని గోదారి పాల్జేశాడు. ప్రతీకార రాజకీయంతో పోలవరానికి ద్రోహం చేసిన జగన్‌ను ఏంచేయాలో ప్రజలే తేల్చాలంటోంది - ప్రజా ప్రభుత్వం. జగన్ నిర్లక్ష్యంతో పోలవరానికి జరిగిన అన్యాయం, తీరని నష్టంపై శుక్రవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు. పోలవరంపై జగన్ ఏ అబద్ధాలను నిజాలుగా నమ్మించాడో.. ఆ నిజాల్లోని అబద్ధాలను ప్రజలముందు పెట్టారు చంద్రబాబు.

- ప్రాజెక్ట్ విధ్వంసంతో రాష్ట్రానికి ద్రోహం
- జగన్ మూర్ఖపు నిర్ణయాల వల్లనే దెబ్బతిన్న డయాఫ్రం వాల్
- జగన్ దుస్సాహసంతో ప్రమాదంలో ప్రాజెక్టు మనుగడ
- పీపీఏ హెచ్చరికలను సైతం పట్టించుకోని జగన్
- ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమిచ్చిన నిధులూ దారిమళ్లింపు
- పోలవరం పూర్తిపై చట్టసభలోనే తప్పుడు ప్రకటనలు
- టీడీపీ హయాంలో 72 శాతం పనులు పూర్తైతే...
- వైసీపీ ప్రభుత్వం చేసింది కేవలం 3.84 శాతం మాత్రమే
- ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లే అంటూ కొత్త ప్రతిపాదనలు
- ప్రాజెక్టు దుస్థితిని చూసి కళ్లలో నీళ్లు తిరిగాయి
- పోలవరంపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- పీపీటీ ద్వారా వైసీపీ విధ్వంసాన్ని వివరించిన ముఖ్యమంత్రి

## పొలిటికల్ పెన్‌కౌంటర్



పోలవరం ప్రాజెక్టు విషయంలో వైసీపీ చిన్న తప్పూ చేయలేదు. జగనంటే భయం కాబట్టే చంద్రబాబు అలా దూషిస్తున్నారు. సీఎం అయ్యాక చంద్రబాబుకు అహం పెరిగింది. పోలవరంపై చంద్రబాబుకు శ్రద్ధ లేదు. ప్రాజెక్టు విషయంలో దివంగత సీఎం వైఎస్సార్ కృషి వెలకట్టలేనిది. ఆయన హయాంలోనే ప్రాజెక్టుకు అనేక అనుమతులొచ్చాయి.

అటుతిప్పి ఇటుతిప్పి
అబద్ధాల పోగుపెట్టి?
దగాకోరు మాటలతో.
'పోలవరం' పాతరెట్టి!!

జంబూకం రంకెలేస్తే
బెదురుతుందా 'నారా'సింహం!?
పెడసరపు ఆంబోతుది..
పలుకులన్నీ బూటకం!!

ప్రతిభలోని మకరందం
గ్రోలగలవ పురుగులు!
సూర్యకాంతి తేజస్సున
మెరవవులే మిణుగురులు!!

ఫ్యానుపార్టీ మూకలకు
వదల్లేదు జగను పిచ్చి!
వాస్తవాలు ఎరుకలేక..
వాగుతుంద్రు నోరు పుచ్చి!!

-మహాదేవ

# బీసీలకు టీడీపీ పెద్దపీట

### రాష్ట్ర అధ్యక్షుడిగా తన నియామకమే నిదర్శనమన్న పల్లా



- టీడీపీ జాతీయ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావు
- అధినేత చంద్రబాబుకు, యువనేత లోకేష్‌కు కృతజ్ఞతలు
- కార్యకర్తల కోసమే ఈ పదవి తీసుకున్నా
- వారి త్యాగాలను, కృషిని గుర్తిస్తాం, సముచిత స్థానం కల్పిస్తాం
- పార్టీ కార్యాలయానికి వచ్చి సమస్యలు విన్నవించుకోవచ్చు
- అక్రమ కేసులు ఎత్తివేయిస్తాం
- పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలి

4

## ఏడాదిలోగా ఉన్నత విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన

### అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్ వెల్లడి

- యూనివర్సిటీల ర్యాంకింగ్ మెరుగుదలకు పటిష్ఠ ప్రణాళిక
- విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలపై మంత్రి ఆరా

- వివరాలు 3 లో..





## ఆపన్నులకు అండగా మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'

సమస్యలు విన్నవించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివస్తున్న జనం 7

## అక్షరాల గుడిలో.. భువనమ్మ ఒడిలో!

400 మందికి పైగా అనాథలు, పేదపిల్లలను చదివిస్తోన్న భువనేశ్వరి 5

## కార్పొరేషన్లు ఖాళీ!

మంత్రి నారాయణ సమీక్షలో వెలుగు చూసిన వాస్తవాలు 10

## పిన్నెల్లి అరెస్ట్‌తో మాచర్లకు స్వేచ్ఛ

- పల్నాడు టీడీపీ నేతలు 11

చైతన్యరథం

# పోలవరానికి జగనే శాపం



- ప్రాజెక్ట్ విధ్వంసంతో రాష్ట్రానికి ద్రోహం
- జగన్ మూర్ఖపు నిర్ణయాల వల్లనే దెబ్బతిన్న డయాఫ్రం వాల్
- జగన్ అసమర్థత, అహంకారం, దుస్సాహసంతో ప్రమాదంలో ప్రాజెక్టు మనుగడ
- ఏజెన్సీలను మార్చొద్దన్న పీపీఏ హెచ్చరికలు సైతం పెడచెవిన
- ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులు దారిమళ్లింపు
- వాస్తవాలు దాచి పెట్టి పోలవరం పూర్తికి గడువులు పెంచుకుంటూ తప్పుడు ప్రకటనలు
- టీడీపీ హయాంలో 72 శాతం పనులు పూర్తైతే... వైసీపీ ప్రభుత్వం చేసింది కేవలం 3.84 శాతం మాత్రమే
- ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లే అంటూ కొత్త ప్రతిపాదనలు
- ప్రాజెక్టు దుస్థితిని చూస్తే బాధ, ఆవేదన
- పోలవరంపై వాస్తవాలు తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైసీపీ ప్రభుత్వ విధ్వంసాన్ని వివరించిన ముఖ్యమంత్రి

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి మూర్ఖపు నిర్ణయాలతో పోలవరాన్ని గోదావరిలో ముంచేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మండిపడ్డారు. పోలవరం విధ్వంసంతో జగన్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. జగన్ మూర్ఖత్వం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిందన్నారు. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదనే విషయం రెండేళ్ల తర్వాతే జగన్‌కు తెలిసిందన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రస్తుత పరిస్థితి చూసి తన కళ్లల్లో నీళ్లొచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో పోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు కూడా పూర్తి గా మారిపోయాయన్నారు. పోలవరం ప్రాజెక్టు దుస్థితి పై వెలగపూడి సచివాలయంలోని మొదటిబ్లాక్‌లో శుక్ర వారం శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు దానిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భం గా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాక పలు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో జరిగి న విధ్వంసంతో రాష్ట్రం ఎలా నష్టపోయిందో కూలం కుషంగా ప్రజల్లో చర్చ జరగాలి. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు గుర్తించారు. ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా కూడా గత ప్రభుత్వానికి భయపడింది. కోర్టులను కూడా బ్లాక్ మెయిల్ చేసి జడ్జి లపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. రాష్ట్ర పునర్ని ర్మాణం జరగడానికి మేమంతా కష్టపడి పని చేస్తాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలి అని ఎన్నికల ముం దు ప్రచారంచేశాం. ప్రజలు గెలిపించి... చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. ఇక రాష్ట్రాన్ని నిలబెట్టడంలో అందరూ భాగమైతే దానికి మేము బాధ్యత తీసు కుంటాం. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న వాటిలో 7ప్రధాన అంశా లపై శ్వేతపత్రాలు విడుదలచేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెట్టే ముందు మన సమస్యలు కూడా కేంద్రం ముందు ఉంచాలి. అందుకే 25రోజుల్లోనే 7 అంశాల పై శ్వేతపత్రాలు విడుదల చేసి తర్వాత రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెడతాం. ఇరిగేషన్‌కు సంబంధించి ఒక వెబ్ సైట్ ప్రారంభించి అందులో అన్ని అంశాలను ఉంచు తాం.చెప్పిన తప్పులనే వందసార్లు చెప్పి ప్రజల్ని నమ్మిం చాలని వైసీపీ నేతలు చూస్తున్నారు. దానికి వాస్తవాల తో చెక్ పెడతాం. అవాస్తవాలన్నింటికీ ప్రజలే బుద్ధి చెప్పేలా వాస్తవాలు ప్రజల ముందు ఉంచుతాం. రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టుల అవసరం ఎంతో ఉంది. ఆ ఉద్దేశ్యంతోనే టీడీపీ హయాంలో రూ.67 వేల కోట్లు ఇరిగేషన్‌పై ఖర్చు చేశాం. కనీసం గత ప్రభుత్వం వాటి నిర్వహణకు కూడా నిధులు ఇవ్వలేదని సీఎం చంద్రబాబు అన్నారు.

## పోలవరానికి శాపంగా మారిన జగన్

రాష్ట్రానికి అత్యంత ప్రధానమైన రెండు ప్రాజెక్టుల్లో ఒకటి పోలవరం... రెండు అమరావతి. ఆ రెండూ రాష్ట్రానికి రెండు కళ్లులాంటివి. అవి పూర్తి చేసుకుంటే విభజనలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవచ్చు. జగన్ పోలవరానికి ఒక శాపంగా మారారు. జగన్ చేసిన నేరం క్షమించరానిది. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా జగన్ ను అందరూ నిలదీయాలి. రాష్ట్రాన్ని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. దక్షణ భారత దేశంలో అత్యధిక నీళ్లు ఉండే ఏకైక నది గోదావరి. యేటా 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోంది. వీటిని వినియోగించుకుంటే రాష్ట్రంలో కరవు అనేది ఉండదు. పోలవరంలో ముంపునకు గురయ్యే 7 మండ లాలు నాడు తెలంగాణలో ఉన్నాయి. 2014 ఎన్నికల్లో గెలిచిన తరువాత ఆ ఏడు మండలాలను ఏపీలో కలిపి తేనే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్పడంతో మొదటి కేబినెట్ సమావేశంలోనే వాటిని ఏపీలో కలుపుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఉత్తరాంధ్ర, రాయల సీమకు తాగు,సాగు నీరు అందించే బహుళార్థక సాధక ప్రాజెక్టు పోలవరం. 2014లో విభజన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంకంటే 2019 నుండి 2024 మధ్య జగన్ పాలనలో జరిగిన నష్టమే ఎక్కువ. పోలవరం ద్వారా 7.2లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు... 23.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరిం చవచ్చు. పరిశ్రమలకు సమృద్ధిగా నీరందించవచ్చు. టీడీపీ హయాంలో ఒకే రోజున 32,315 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేసి గిన్నిస్ రికార్డ్ సృష్టించాం. నేను 31సార్లు క్షేత్రస్థాయిలో పోలవరంలో పర్యటించాను. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయానికి ఊతం వస్తుందనే శ్రద్ధ పెట్టాను. ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ క్లియర్ చేశాను. పోలవరం ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.11,762.47కోట్లు ఖర్చుచేస్తే... వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. జగన్ చేతకానితనం, అహం భావం వల్లే ప్రాజెక్టు దెబ్బతింది. జగన్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజే ప్రాజెక్టు పనులు నిలిపేశారు. ప్రాజెక్టు పరిస్థితి ఏంటో చూడకుండా పనులు నిలిపేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే పని చేసే ఏజె న్సీలను తొలగించారు. 2019 జూన్ నుండి నవంబర్ వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు చూసే ఏజెన్సీ లేదు. ఆ తరువాత వరదలతో డయాఫ్రం వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ నిపుణులు స్పష్టం చేశారు. డయా ఫ్రం వాల్ దెబ్బతిందని రెండేళ్ల తర్వాతనే వైసీపీ ప్రభు త్వం తెలుసుకుంది. టీడీపీ హయాంలో ఉన్న కాంట్రాక్టరు పనితీరు సంతృప్తికరంగానే ఉంది.. మార్చాల్సిన పనిలేదని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పీపీఏ) తమ మినిట్స్‌లో పేర్కొంది. కాంట్రాక్టర్‌ను మార్చితే జాప్యం జరుగుతుందని పీపీఏ హెచ్చరించింది. ఒకే పనిని రెండు ఏజెన్సీలు చేస్తే నాణ్యత దెబ్బ తింటుదని చెప్పినా వినలేదు. కాంట్రాక్టర్‌ను మార్చడం, ముందు చూపు లేకపోవడంతో పనులు తీవ్ర జాప్యం అవుతాయని కేంద్ర ఇరిగేషన్ సెక్రటరీకి పీపీఏ లేఖ కూడా రాసింది. మేము అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు.. కేంద్రస్థాయి నుంచి అందరినీ సంప్రదించాకనే నిర్ణయాలు తీసుకున్నాము. కానీ జగన్ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకున్నారు.తనకు అన్నీ తెలుసు అన్నట్లుగా వ్యవహరించారని సీఎం చంద్ర బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జగన్ నిర్వాకంతోనే డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం డ్యామేజీ

పోలవరం ప్రాజెక్టులో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపేందుకు నీతి ఆయోగ్ నియమించిన నిపుణుల కమిటీ కూడా జగన్ ప్రభుత్వ అసమర్థ ప్రణాళికతోనే డయాఫ్రం వాల్ దెబ్బతిందని నివేదిక ఇచ్చింది. డయాఫ్రం వాల్, ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్ డ్యాంలు దెబ్బతిన్నాయి. 2018లో రూ.436 కోట్లతో డయాఫ్రం వాల్ పూర్తి చేశాం...కానీ గత ప్రభుత్వ నిర్వాకంతో దెబ్బతిన్న పనులకే ఇప్పుడు రూ.447 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు చెప్పిన దాన్ని బట్టీ చూస్తే తెలుస్తోంది. కొత్త డయాఫ్రం వాల్ కట్టాలంటే రూ.990 కోట్లు ఖర్చు అవుతుంది. జగన్ మూర్ఖత్వంతో చేసిన పనికి ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. జగన్ విధ్వంసంతో ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులే మారిపోయాయి. ఎగువ కాఫర్‌డ్యాం నుండి వచ్చిన వరద ఉధృతికి గ్యాప్-1 వద్ద 150 మీటర్ల గట్టు కొట్టుకుపోయింది. జగన్ నిర్లక్ష్యం, విధ్వంసంతో ప్రాజెక్టుకు సహజ సిద్ధంగా లభించేవి కూడా ప్రమాదంగా మారి ప్రాజెక్టు స్థితినే మార్చేశాయి. గైడ్ బండ్ కుంగి పోయింది. నేరుగా నీళ్లు వస్తే ఒత్తిడి తగ్గుతుందని గైడ్ బండ్‌ను రూ.80 కోట్లతో నిర్మించాం. డయాఫ్రం వాల్, ఎగువ-దిగువ కాపర్ డ్యాం,

- (మిగతా వివరాలు 3లో)

### జగన్ దుస్సాహసమే ప్రాజెక్టు నాశనానికి కారణం

ఐదేళ్లు మేం పడ్డ కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైంది. ప్రజలకు వాస్తవాలు తెలియకుండా దాచి పెట్టారు. కాఫర్ డ్యాం, డయాఫ్రం వాల్, గైడ్ బండ్‌తో పాటు అన్ని చోట్లా సమస్యలు సృష్టిం చారు. ప్రజలంతా అర్థం చేసుకోవాలి... ప్రాజెక్టు సర్వనాశనానికి జగన్ దుస్సాహసమే కారణం. అర్హతలేని వాళ్లకు అధికారం ఇస్తే ఇలానే జరుగు తుంది. కొందరు ఆంబోతుల మాదిరిగా వచ్చి మమ్మల్ని తిట్టొచ్చు... విమర్శలు చేయొచ్చు. కాఫర్ డ్యాంకు,డయాఫ్రం వాల్‌కు తేడా తెలియకుండా... ప్రాజెక్టు వద్దకెళ్లి కాఫర్ డ్యాం ఎక్కడుందో వెతు క్కునే వ్యక్తులు కూడా విమర్శలుచేస్తున్నారు. కాఫర్ డ్యాం కూడా పర్మినెంట్ కాదు... నీటి మళ్లింపు కోసమే. అది మూడునాలుగేళ్ల పాటు ఉంటుంది. మొదటి శ్వేత పత్రం రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరంపైనే విడుదల చేశాం. ఇది పూర్తైతే పక్క రాష్ట్రాలకు కూడా నీరు ఇవ్వొచ్చు. తెలంగాణకు కూడా సాగర్‌కాల్వ ద్వారా నీరందించవచ్చు. రాయ లసీమ బాగుండాలంటే నల్లమల అడవి గుండా టన్నెల్ ద్వారా బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరందించవచ్చు. కానీ ఇప్పుడు ప్రాజెక్టు పరిస్థితి చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది. కాఫర్ డ్యాం ద్వారా నీరు లీక్ అవుతోంది...దాన్ని పరిష్కరించ కుండా పనులు ముందుకు సాగవు. ఇక్కడి ఇంజనీర్లు రిస్క్ తీసుకోవాలన్నా భయపడే పరిస్థితికి వచ్చారు. ప్రాజెక్టులో పైకి తెలిసిన డ్యామేజీ కంటే... తెలియని డ్యామేజీ చాలా ఉంది. 2021లోనే ప్రాజెక్టు దెబ్బతిన్నప్పటికీ అది గుర్తించకుండా 2022లో పూర్తి చేస్తాం, 2023 నాటికి పూర్తి చేస్తాం అని చెప్పారు. డయాఫ్రం వాల్‌కు కనీసం రెండుసీజన్ల సమయం పడు తుందని అధికారులు చెప్పినదాన్ని బట్టి తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు ఈదుస్థితి రావడానికి ప్రధాన దోషైన జగన్‌ను ప్రజలు ఇంటికి పంపారు. 45.72 మీటర్ల ఎత్తుతోనే నిర్మాణం జరుగుతుంది. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ కూడా అదే ఎత్తులో ఉంటుంది.

### అంబటి వీడియో ప్లే చేస్తూ.. నవ్వు ఆపుకోలేకపోయిన సీఎం

అమరావతి: టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు నవ్వారు! అది కూడా మామూలు నవ్వు కాదు.. పగలబడి మరీ నవ్వారు. ఏపీ జీవనాడి 'పోలవరం' ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం ధ్వంసం చేసిన తీరుపై సీఎం చంద్రబాబు శుక్రవారం సచివాలయంలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో నీటి పారుదల శాఖా మంత్రి అంబటి రాంబాబు వీడియోను ప్లే చేసి చూపిస్తుండగా చంద్రబాబు నవ్వు



ఆపుకోలేకపోయారు. 'పోలవరం ప్రాజెక్ట్ అనేది వెరీ వెరీ కాంప్లికేటెడ్. అంత తేలికగా అర్థం కాదు. ఏంటి అర్థం కాదని చెబుతున్నానంటే.. అవును నాకు అర్థం కాలేదు కాబట్టే చెబుతున్నాను. నేను అనేకసార్లు ప్రాజెక్ట్ విజిట్ చేసి, స్టడీ చేసి, అనేకమంది సలహాదారులతో మాట్లాడిన తర్వాత ఇది ఇప్పట్లో అయ్యే ప్రాజెక్ట్ కాదని నేను నిర్ణయం తీసుకున్నాను. ఈ మాట చెప్పిన మొదటి వ్యక్తిని నేనే' అని అంబటి రాంబాబు చెప్పిన మాటలు ఆ వీడియోలో ఉన్నాయి. ఈ వీడియో ప్లే అవుతున్నంతసేపు.. చంద్రబాబు నవ్వు ఆపుకోలేకపోయారు. పగలబడి నవ్వేశారు. దీంతో పక్కనున్న మంత్రులు, అధికారులు సైతం నవ్వేశారు.

చైతన్యరథం

# ఏడాదిలోగా ఉన్నత విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన

## అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్ వెల్లడి

- యూనివర్సిటీల ర్యాంకింగ్ మెరుగుదలకు పటిష్ట ప్రణాళిక
- విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలపై మంత్రి ఆరా



అమరావతి (చైతన్యరథం): ఏడాదిలోగా ఉన్నత విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళనచేస్తామని రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. కాలేజీలు, యూనివర్సిటీల్లో చేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నత విద్య అధికారులతో మంత్రి లోకేష్ శుక్రవారం సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. యూనివర్సిటీలు, డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి చేపట్టాల్సిన చర్యలు, ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాల మెరుగుదల, కరిక్యులమ్‌లో మార్పులు, విద్యార్థుల్లో నైపుణ్యత పెంచడానికి పాఠ్యాంశాల్లో మార్పులు, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన, అడ్మిషన్ల పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలు, రూసా నిధుల వినియోగం తదితర అంశాలపై సమావేశంలో మంత్రి చర్చించారు.

ఉన్నత విద్యలో సమూల మార్పులు తెచ్చి, యూనివర్సిటీల ర్యాంకింగ్స్ పెంచాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడే విధంగా కరిక్యులమ్‌ను అప్ గ్రేడేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంజనీరింగ్ నాలుగేళ్లు చదివిన విద్యార్థికి ఉద్యోగం రాని స్కిల్స్, అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణ పొందితే ఎలా వస్తున్నాయి.. అటువంటి అవసరం లేకుండా కళాశాలల్లోనే శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. మెరుగైన ప్రమాణాల కోసం దృఢ సంకల్పం ఉండాలన్నారు. ఈజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉండాలన్నారు.క్రమశిక్షణ,నిజాయతీతో పనిచేసి ప్రమాణాల పెంపునకు కృషిచేద్దామని అధికారులను కోరారు. ఉన్నత విద్యకు సంబంధించిన ఆస్తుల విభజనపై నోట్ తయారుచేయాలన్నారు.

### యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులను భర్తీకి చర్యలు


యూనివర్సిటీల ర్యాంకింగ్‌లు పడిపోవడానికి గల కారణాలను అధికారులను అడిగి లోకేష్ తెలుసుకున్నారు. యూనివర్సిటీల రేటింగ్‌ను పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల బదిలీలు పారదర్శకంగా జరగాలన్నారు. ఏపీపీఎస్సీలో నిర్వహించాల్సిన పరీక్షల వివరాలపైనా సమావేశంలో చర్చించారు. గత పదేళ్లలో డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల వివరాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యా ప్రమాణాల పెంపునకు ఏం చర్యలు తీసుకోవాలో అధ్యయనం చేసి వివరాలు సమర్పించాలని లోకేష్ కోరారు.

### విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలపై ఆరా

నేరుగా కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇచ్చే విధానం తొలగించి, గత ప్రభుత్వం విద్యా దీవెన, వసతి దీవెన పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని మంత్రి లోకేష్ తెలిపారు.

ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలల్లో నిలచిపోయాయన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన కింద వైసీపీ ప్రభుత్వం రూ.3,480 కోట్ల రూపాయల బకాయిలు పెట్టారని చెప్పారు.ఆయా విద్యాసంస్థలతో మాట్లాడి ముందు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సౌరబ్ గౌర్, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.రామ్మోహన్‌రావు, ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ సెక్రెటరీ సూర్య చంద్రారావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరానికి జగనే శాపం




(2వ పేజీ తరువాయి)

గైడ్ బండ్ దెబ్బతినటానికి కారణం జగన్‌చేసిన నిర్వాకమే.వాటివల్ల ప్రాజెక్టు పనులు,పవర్ హౌస్ ఆలస్యం అవుతున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు.

### కేంద్ర నిధులు సైతం దారి మళ్లింపు

టీడీపీ ఐదేళ్లలో 72శాతం పనులు పూర్తి చేస్తే.. వైసీపీ 3.84శాతం మాత్రమే పూర్తిచేసింది. దానికి తోడు నిధుల కొరతకూడా తీసుకొచ్చారు. టీడీపీ హయాంలో రాష్ట్ర నిధులు ఖర్చు చేసి కేంద్రంతో రీయింబర్స్ చేయించాం... వైసీపీ ప్రభుత్వం మాత్రం కేంద్రం ఇచ్చిన నిధులు కూడా ప్రాజెక్టు కోసం ఖర్చు చేయకుండా రూ.3,385కోట్లు దారిమళ్లించింది. టీడీపీ హయాంలో వచ్చిన గిన్నిస్ రికార్డుకు కేంద్రం కూడా ప్రశంసలు కురిపిస్తే.. వైసీపీ హయాంలో నిపుణులు,పీపీఏ చివాట్లు పెట్టే పరిస్థితికి తీసుకొచ్చారు. 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడితే... వైసీపీ ప్రభుత్వం 41.15మీటర్లకు కుదించింది. రూ.55,548 కోట్లకు కేంద్రంతో ఆమోదం తెలి పేలా మేము కృషి చేస్తే... గత ప్రభుత్వం అసలు నిధులు కూడా అడగలేదు. నిర్వాసితులకు జగన్ ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేశాడు. పరిహారం ఎకరాకు రూ.19లక్షలు ఇస్తానన్నారు. పరిహారం అందిన వారికి కూడా రూ.5లక్షలు అదనంగా ఇస్తానన్నారు. చివరికి పరిహారం ఇవ్వకపోవడమే కాకుండా నిర్వాసితుల జాబితాలు మార్చి పరిహారం కాజే శారు. సకల వసతులతో కాలనీలు నిర్మిస్తానని చెప్పి ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. అధికారం, ఓట్ల కోసం ఎన్ని అబద్ధాలు చెప్పాలో అన్నీ చెప్పాడు. పునరావాసానికి రూ.4,114 కోట్లు టీడీపీ ప్రభుత్వం ఖర్చుచేసి మోడల్ కాలనీలు నిర్మిస్తే...వైసీపీ ప్రభుత్వం రూ.1687 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని చంద్రబాబు తెలిపారు.

### ప్రాజెక్టు పూర్తిపై పూటకో మాట

పోలవరం ప్రాజెక్టు పూర్తిపై వైసీపీ పాలకులు పూట కో మాట మాట్లాడారు. మొదటి సారి 2021 ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామన్నారు. రెండో సారి 2021 డిసెంబర్ నాటికి, మూడో సారి 2022 ఏప్రిల్ నాటికి,నాలుగో సారి 2021 డిసెంబర్ నాటికి.. ఇక ఐదో సారి ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేం అని చేతులెత్తేశారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలకు ఇప్పుడు కేంద్రం అంతర్జాతీయ నిపుణులను ఆహ్వానించి ప్రాజెక్టు దుస్థితిపై అధ్యయనం చేయాల్సివస్తోంది. హైడల్ ప్రాజె క్టు 2020నాటికి పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ పూర్తికా నందున ప్రభుత్వానికి రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. జగన్ నిర్లక్ష్యంతో జరిగిన నష్టం, వాటి మరమ్మతు పనులకు రూ.4,900కోట్లు ఖర్చు అవుతుంది. ఇప్పటికే ప్రాజెక్టుపై 38శాతం మేర ఖర్చులు పెరిగాయి. టీడీపీ హయాంలో పోలవరం పనుల్లో అవినీతి జరగలేదని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ పార్లమెంట్‌లోనే సమాధానం ఇచ్చింది. మా ప్రభుత్వంలో అవినీతి జరిగిందని నిరూపించడానికి అనేక ప్రయత్నాలు చేశారు. పిచ్చి కుక్క ముద్రవేసి కుక్కను చంపినట్లు... మంచి ప్రాజెక్టుపై అవినీతి నెపం వేసి విధ్వంసం చేశారని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఓట్ల కోసం నిర్వాసితులను కూడా మోసం చేశారు

నిర్వాసితుల సమస్యలను చూస్తే బాధేస్తోంది. వర్షాల సమయంలో నీళ్లలో ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి నుండి వెళ్లిపోతే పరిహారం రాదేమోనని భయపడుతున్నారు. పోలవరం ప్రాజెక్టును తలచుకుంటేనే బాధేస్తోంది. అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా.. మనమంతా కలిసి పనిచేసి సంక్షోభం నుండి ప్రజల్ని, రాష్ట్రాన్ని బయటకు తీసుకురావాలి.పోలవరం ప్రాజెక్టు పట్ల గత ప్రభుత్వంచేసిన దుర్మార్గంతో ఒడిశా, ఛత్తీస్‌గఢ్ కూడా కేసులు వేశాయి. ప్రాజెక్టును ఆషామాషీగా తీసుకోకూడదు... తేడాలు జరిగితే ప్రమాదం ఏర్పడుతుంది..

కానీ గత ప్రభుత్వం ఇవేమీ పట్టనట్లు వ్యవహరించింది.గతంలో కేంద్రం అనుమతితో ట్రాన్స్‌ట్రాయ్‌తో చేసుకున్న ధరల ఒప్పందం ప్రకారమే నవయుగకు పనులు అప్పగించాం... కానీ వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ ప్రహసనం నడిపింది. నేను రివర్స్ టెండరింగ్ నిర్ణయం తీసుకున్నాను... అమలు చేయండి అని మాట్లాడారు. నేను కట్టానన్న అక్కసుతోనే పట్టిసీమను పక్కనబెట్టారు. ప్రజా చైతన్యమే అన్నింటికీ పరిష్కారం అవుతుంది. ప్రజల్లో చైతన్యం లేకపోతే ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని పాలకులు తప్పులు ఎక్కువ చేస్తారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి జగన్. జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదనే ప్రజలు కూటమికి ఘనవిజయాన్ని ఇచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఒక సీఎంకు 986 మందితో భద్రతా!

## - చంద్రబాబు ఆశ్చర్యం

అమరావతి: రాజకీయ నేరస్థులకు రాష్ట్రంలో ఎక్కువ భద్రత ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒక ముఖ్యమంత్రికి 986 మందితో భద్రతా.. అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పోలవరంపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా గత సీఎం జగన్ భద్రత అంశంపై విలేకర్లు అడిగిన ప్రశ్నపై చంద్రబాబు స్పందించారు. ఒక ముఖ్యమంత్రి భద్రతకు 986 మంది సిబ్బంది కావాలా? అదీ పరదాలు కట్టుకొని తిరగడానికి..! మేం వెళ్లినా అధికారులు పరదాలు కట్టేస్తున్నారు.. ఏంటయ్యా ఇది అని అడిగితే అలవాటైపోయింది సర్ అంటున్నారు. పరదాలు కట్టడం, చెట్లు కొట్టేయడమేంటి? నా పర్యటనలప్పుడు కూడా అవసరమైన మేరకే ట్రాఫిక్ ఆపాలని చెబుతున్నా. నాకు రెండు నిమిషాలు లేటైనా ఫర్వాలేదు.. నేను నిలబడతాను. వాళ్లంతా వెళ్లాకే వెళ్తానని చెబుతున్నా. ఎక్కువ టైం ఎక్కడా ట్రాఫిక్ ఆపొద్దని మంత్రులకు, కేబినెట్ సమావేశంలోనూ చెప్పాను. ఎలాంటి ఆర్భాటాలూ వద్దని చెప్పా. మనమేం రాజులం కాదు.. నియంతలం కాదు.. ఇష్టానుసారం చేయడానికి. ప్రజాసేవకులుగా ప్రవర్తించమంటున్నానని చంద్రబాబు అన్నారు.

చైతన్యరథం

# బీసీలకు టీడీపీ పెద్దపీట

## రాష్ట్ర అధ్యక్షుడిగా తన నియామకమే నిదర్శనమన్న పల్లా

- టీడీపీ జాతీయ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావు
- అధినేత చంద్రబాబుకు, యువనేత లోకేష్‌కు కృతజ్ఞతలు
- కార్యకర్తల కోసమే ఈ పదవి తీసుకున్నా
- వారి త్యాగాలను, కృషిని గుర్తిస్తాం, సముచిత స్థానం కల్పిస్తాం
- పార్టీ కార్యాలయానికి వచ్చి సమస్యలు విన్నవించుకోవచ్చు
- అక్రమ కేసులు ఎత్తివేయిస్తాం
- పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలి



అమరావతి(చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నేత పల్లా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. టీడీపీ అంటే బీసీలు... బీసీలు అంటే టీడీపీ అని మరోసారి సీఎం చంద్రబాబు రుజువు చేశారు. టీడీపీకి వెన్నెముకగా ఉండే బీసీలకు పెద్ద పీట వేస్తూ...టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ నేత, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు అప్పగించడంపై బీసీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను కార్యకర్తల సమక్షంలో పల్లా గౌరవప్రదంగా స్వీకరించారు. పలువురు నేతలు, నాయకులు కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తనను నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఎంతో గురుతర బాధ్యతను అప్పగించారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పదవీ బాధ్యతలను నిర్వర్తిస్తానని తెలిపారు. పవిత్రమైన సంకల్పంతో నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీకి తనను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఆయన సూచనలు తూ.చ తప్పకుండా పాటిస్తూ పనిచేస్తానన్నారు. కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించేలా.. నామినేటెడ్ పదవులతో ప్రభుత్వంతో భాగస్వామ్యం చేసి ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధానమైన బాధ్యతగా తెలిపారు.

### కార్యకర్తల కోసమే..

పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి నిస్వార్థంగా, ప్రాణాలు సైతం ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తలను విస్మరించబోము. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా భరించి, ప్రజా సమస్యలపై పోరాడి, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, అధినాయకుడి ఆదేశాల మేరకు పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉంది. అధికారంలోకి వచ్చిన తరువాత పాలనా వ్యవహారాల్లో నిమగ్నమై కార్యకర్తల ను నాయకులు పట్టించుకోవడంలేదన్న భావన వారిలో ఉంది. అటువంటి విమర్శకు తావులేకుండా పార్టీని, నాయకులను, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ.. 2029 ఎన్నికల నాటికి ఇదే మెజార్టీతో పార్టీ గెలిచేలా కృషిచేస్తానని పల్లా చెప్పారు.

రాష్ట్రంలో ఉన్న ప్రతి టీడీపీ కార్యకర్తకు తెలియజేసేది ఒక్కటే. మేము అనుక్షణం మీతోనే ఉంటాం. మీ బాధ్యత మాది. నేడు ఎంతో మంది కార్యకర్తలు ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం, పార్టీ కోసం చంద్రబాబు సిద్ధాంతాలను, ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి అవిశ్రాంతంగా కృషిచేశారు. నేను కార్యకర్తల కోసమే ఈ పదవిని తీసుకున్నా. కార్యకర్తలకు న్యాయం చేయకుంటే నేను నా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించనట్లుగా భావిస్తా. ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా. ఏ పని ఉన్నా పార్టీ కార్యాలయానికి వస్తే కచ్చితంగా మీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా. నాయకులు కూడా ఆలోచించాలి. అధికారం ఉందని ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా వ్యవహరించకూడదు. మనమందరం ప్రజాస్వామ్యవాదులం. మన మూలాలు ప్రజాస్వామ్యం లోనే ఉన్నాయని పల్లా హితవు పలికారు.

### చట్టప్రకారమే బుద్ధి చెబుదాం

గత వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని అపహాస్యం చేస్తూ... ప్రతిపక్ష నేతలపై కేసులు పెడుతూ.. కేవలం ప్రతిపక్ష నేతలను అణగతొక్కడానికే అధికారాన్ని వినియోగించింది. అందుకే వైసీపీకి బుద్ధి చెప్పి ప్రజలు ఇంటికి పంపించారు. ఇది దృష్టిలో పెట్టుకుని ప్రజా ప్రయోజనాలకోసం పనిచేయాలి. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన రాజకీయ ప్రేరేపిత కేసులను మూడు నెలల్లో తీయించేలా కృషి చేస్తాం. ఎఫ్ఐఆర్ నమోదై కోర్టులో ఉన్న కేసులను సంవత్సరంలో తొలగించేలా కృషి చేస్తాం. నాయకులందరూ ఎవరి మీద ఎన్ని కేసులు ఉన్నాయో పార్టీ దృష్టికి తీసుకు రావాలి. మనం వారి లెక్క తేల్చాల్సిన అవసరం ఉంది. అధికారాన్ని దుర్వినియోగం చేసిన వారికి చట్టబద్ధం గానే బుద్ధి చెబుతాం. చంద్రబాబు నాయుడి కష్టాన్ని చూసి, యువనాయకుడు లోకేష్ యువగళాన్ని చూసి, కూటమిలోని నాయకుల సహాయ సహకారాలు చూసి నేడు ప్రజలు అధికారం ఇచ్చారు. మనం ఈ ఐదు సంవత్సరాలు అన్ని వర్గాలకు న్యాయం చేసేలా కృషి చేయాలి. ముఖ్యంగా బలహీన వర్గాలను, వెనకబడిన వర్గాలను, అణగారిన వర్గాలను అభివృద్ధి వైపు నడిపించాల్సిన అవసరం ఉంది. వారికి రాజకీయ ప్రాధాన్యతను కల్పించాల్సిన అవసరం ఉంది. సామాజిక సమతుల్యతను చూసుకుంటూ ముందుకు వెళ్దామని పల్లా పిలుపు ఇచ్చారు.

### యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలి

పార్టీ బలోపేతానికి యువనాయకత్వాన్ని ఆహ్వానించాలి. యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలి. పార్టీ భవిష్యత్ కోసం యువత మనతో అడుగులు వేయాలి. యువతను ఆకర్షించాలి. లోకేష్ బాబు ఆలోచనలను గౌరవించాలి. సీనియర్ నేతలకు సముచిత స్థానం కల్పిస్తూనే యువతను ప్రోత్సహించాలి. యువనాయకత్వం కూడా చట్టసభల గురించి తెలుసుకోవాలి. చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. అన్న ఎన్టీఆర్ టీడీపీ పార్టీ పెట్టాకే బడుగు, బలహీన వార్గాలకు రాజకీయ ప్రాధాన్యత దక్కింది.

సమసమాజ స్థాపన జరిగింది. ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి, భవిష్యత్ తరాల బాగుకోసం పరితపించే చంద్రబాబు ఆశయాలకనుగుణంగా పనిచేయాలి. ఇంట్లో కూర్చుంటే సరిపోదు. నాయకత్వం రావాలంటే అనుక్షణం ప్రజల్లో ఉండాలని 3 వేల కిలోమీటర్లకు పైగా నడిచి ప్రజల సమస్యలు తెలుసుకున్న నారా లోకేష్ నుండి యువత నాయకత్వ విలువలను నేర్చు కోవాలి. అప్పుడే ప్రజల ఆశీర్వాదం దొరుకుతుంది. గత దుర్మార్గపు పాలనలో రాష్ట్రం ఛిన్నాభిన్న మైంది. ఈ రాష్ట్రాన్ని మళ్లీ పునర్నిర్మాణం చేసుకోవాలి. పోల వరంతోపాటు, రాజధానిగా అమరావతి, ఆర్థిక రాజధానిగా విశాఖ, రాయలసీమలను అభివృద్ధి చేసుకోవాలి. అధినాయకత్వంతో మమేకమై రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని పల్లా ఉద్ఘాటించారు. చివరగా తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు అందరికీ పల్లా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## పల్లాకు సీఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. పల్లా సమర్థ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమవుతుందని, మరిన్ని విజయాలు సాధిస్తుందని చంద్రబాబు ఆకాంక్షించారు.



## నూతన సారథి.. సమన్వయ వారధి

### - ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి మంత్రి లోకేష్ అభినందనలు





అమరావతి(చైతన్యరథం): ఏపీ టీడీపీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీకి- ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజాసంక్షేమానికి కృషి చేయాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నూతన అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మంత్రిలోకేష్ పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నేత పల్లా శ్రీనివాసరావుని ఎంపిక చేయడం తెలుగుదేశం పార్టీ బీసీలకు ఇచ్చే ప్రాధాన్యతకు మరో నిదర్శనం అని లోకేష్ పేర్కొన్నారు. నేతలు-కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ నూతన అధ్యక్షుడికి లోకేష్ అభినందనలు తెలిపారు.

# అక్షరాల గుడిలో.. భువనమ్మ ఒడిలో!



- చల్లపల్లి ఎన్టీఆర్ మోడల్ స్కూలులో విద్యార్థుల భావోద్వేగం
- పిల్లలతో భోజనం చేసి, యోగక్షేమాలు తెలుసుకున్న భువనమ్మ
- 400 మందికి పైగా అనాథలు, పేదపిల్లలను చదివిస్తోన్న భువనేశ్వరి

చల్లపల్లి(చైతన్యరథం): పేదపిల్లలకు అదో అక్షరాల గుడి. తల్లిదండ్రుల్లేని అనాథలకు ఆదరించే అమ్మ ఒడి. అదే చల్లపల్లిలోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాథలు, పేద పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్య, వసతి కల్పించే అక్షరాలయం ఎన్టీఆర్ మోడల్ స్కూల్. సుమారు 400 మందికి పైగా విద్యార్థులకు అమ్మానాన్న అన్నీ తానేఅయి చదివిస్తోంది భువనమ్మ. చాలా రోజుల తరువాత పిల్లల మధ్య మహాతల్లి భువనమ్మ శుక్రవారం ఆనందంగా గడిపారు.

మహానాయకుడు ఎన్టీఆర్ కుమార్తెగా, దార్శనికుడు చంద్రబాబు సతీమణిగా, యువగళం పథికుడు నారా లోకేష్ మాతృమూర్తిగా మనందరికీ పరిచయం నారా భువనేశ్వరి. ఆంత్రప్రెన్యూర్‌గా హెరిటేజ్‌ని విజయ పథంలో నడిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా సేవాస్ఫూర్తిని చాటారు. విద్య,వైద్య రంగాల్లో.. పేద పిల్లలకు సాయం అందించడంలో భువనేశ్వరి సాటిలేని మేటి. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితుల్ని ఆదుకోవడంలో ముందుండేలా ఎన్టీఆర్ ట్రస్ట్‌ని నిలిపారు. బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ స్కూల్స్ ద్వారా సేవాప్రస్థానం అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు.

తండ్రి సీఎంగా ఉన్నా, భర్త సీఎంగా ఉన్నా.. కొడుకు మంత్రిగా ఉన్నా ఏనాడూ రాజకీయాల్లో కనిపించని భువనేశ్వరి... తన భర్త అక్రమ అరెస్టుని నిరసిస్తూ, నిజం గెలవాలి అంటూ రాష్ట్రమంతా పర్యటించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లోనూ కూటమి తరఫున విస్తృత ప్రచారం చేశారు. ఈ బిజీ షెడ్యూల్ వల్ల ఎన్టీఆర్ స్కూలుని సందర్శించలేక పోయారు. పిల్లల్ని చూడాలనే ఆరాటంతో శుక్రవారం చల్లపల్లి ఎన్టీఆర్ మోడల్ స్కూలుని భువనమ్మ సందర్శించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబ్బందితో ఆత్మీయంగా మాట్లాడి ఫోటోలు దిగారు.

పిల్లలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ హత్తుకున్నారు. సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. అమ్మ ఒడిని చేరిన పిల్లల తీరుగా అందరూ భువనమ్మని చుట్టుముట్టారు. అల్లుకుపోయారు. వారితోనే భోజనం చేశారు. చక్కగా చదువుకుని ఎన్టీఆర్ స్కూలు విద్యార్థులమని గర్వంగా చాటిచెప్పాలని ఉద్బోధించారు. చాలా రోజుల తరువాత హాయిగా, నవ్వుతూ పిల్లలతో కాలక్షేపం చేసి.. అపరిమిత ఆనందంతో పిల్లలకు వీడ్కోలు పలికారు భువనమ్మ. ఈ పర్యటనలో ఎన్టీఆర్ ట్రస్ట్ సీ.ఓ.ఓ గోపి అడుసుపల్లి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.







## మంగళగిరి ఎయిమ్స్ సమస్యలు పరిష్కరిస్తా: చంద్రబాబు

అమరావతి: మంగళగిరిలోని ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్ ఆస్పత్రి సమస్యల వలయంలో చిక్కుకు పోవడంపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లుగా కనీసం నీటి సమస్యను కూడా తీర్చకపోవడంపై విస్తుపోయారు. సాంకేతిక,ఆర్థిక సమస్యలతో ఎయిమ్స్ కు తాగునీటి సరఫరా చేసే పనులు నిలిచి పోవడం సరికాదన్న సీఎం.. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎయిమ్స్ డైరెక్టర్‌కు హామీ ఇచ్చారు. మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మధబానందకర్ శుక్రవారం సచివాల యంలో సీఎం చంద్రబాబును కలిసి ఎయిమ్స్‌లో నెలకొన్న సమస్యలను ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలో



టాప్ 3 స్థానంలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎయిమ్స్ ఏర్పాటు చేయగా.. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడు తోంది. నీటి కొరతతో సేవలను విస్తరించలేకపోతున్నామని, ఆ సమస్య పరిష్కారం కోసం తలపెట్టిన పైప్‌లైన్ పనులు సైతం ఆగిపోయాయని ఎయిమ్స్ డైరెక్టర్.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సరఫరా విషయంలోనూ సమస్య ఉన్నట్లు తెలిపారు. ఎయిమ్స్‌కు మరో పది ఎకరాల స్థలం కేటాయిస్తే విస్తరణ పనులు చేపడతామని సీఎంను కోరారు. ఎయిమ్స్ లోని సౌకర్యాలను ఒకసారి వచ్చి పరిశీలించాలని ఈ సందర్భంగా చంద్రబాబును ఆయన ఆహ్వానించారు.

## పీవీకి చంద్రబాబు నివాళి

అమరావతి: బహుముఖ ప్రజ్ఞాశాలి, అపార మేధావి, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తెలుగు రాష్ట్రాలకు, దేశానికి చేసిన సేవలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్మరించుకున్నారు. పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా చంద్రబాబు నివాళులు అర్పించారు. విప్లవాత్మక సంస్కరణలు, సాహసోపేత నిర్ణయాలతో భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు పునాదులు వేశారని గుర్తుచేశారు.



## సీఎం చంద్రబాబుని కలిసిన తెలంగాణ గవర్నర్

### స్వాగతం పలికిన మంత్రి నారా లోకేష్



తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ నివాసానికి వచ్చిన గవర్నర్ రాధాకృష్ణన్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంగళగిరి చేనేత శాలువాతో గవర్నర్‌ని లోకేష సత్కరించారు. తన నియోజకవర్గం మంగళగిరి చేనేతకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ ప్రతి సందర్భాన్ని వినియోగించుకుంటున్నారు.





పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# మహా ద్రోహి!

[illegible]

## సంపద సృష్టే లక్ష్యంగా...

# పాలనా పరుగులు!!

[illegible]

[illegible]

విజయ ప్రసాద్

[illegible]

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఊరూరా చెప్పాల్సిన అవసరం లేదు. పాలనా పగ్గాలు చంద్రబాబు అందుకున్నప్పుడే -స్వదేశీ విదేశీ ఇన్వెస్టర్లు రాష్ట్రంవైపు దృష్టిసారిస్తారు. [illegible] చంద్రబాబు, అమరావతికి పెట్టుబడులతో రమ్మంటూ ఆహ్వానించారు.

## మాటకు మాట



[illegible]



[illegible]

చైతన్యరథం

# ఆపన్నులకు అండగా మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'

## సమస్యలు విన్నవించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివస్తున్న జనం







అమరావతి(చైతన్యరథం): కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచేందుకు యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేపట్టిన 'ప్రజాదర్బార్'కు వినతులు వెల్లువెత్తుతున్నాయి. తమ సమస్యలు చెప్పుకునేందుకు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ప్రజలు ఉండవల్లిలోని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నివాసానికి తరలి వస్తున్నారు.

ఇందులో భాగంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శుక్రవారం ఉదయం నుంచే యువ నేతను నేరుగా కలిసి సమస్యలు విన్నవించేందుకు జనం బారులు తీరారు. ప్రతి ఒక్కరి సమస్యను విన్న యువనేత.. ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్య లు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. సమస్య లను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

### మాజీమంత్రి అమర్‌నాథ్ అండతో రూ.4 కోట్ల భూమి కబ్జా

విశాఖ జిల్లా గాజువాక మండలం దువ్వాడలో రూ.4 కోట్ల విలువైన తమ 84 సెంట్ల భూమిని గత వైసీపీ ప్రభుత్వ అండతో దేవెళ్ల వెంకటరమణ, రావి సత్యనారాయణ కబ్జా చేశారని, తమకు న్యాయం చేయాలని గాజువాక మండలం డ్రైవర్ కాలనీకి చెందిన చూచుకొండ శ్రీనివాసరావు, జాగరపు తాతారావు.. లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్, సీఐ బీ శ్రీనివాసరావు అండతో ఫోర్జరీ డ్యాక్యుమెంట్లు సృష్టించి సదరు భూమిని అక్రమించా రని యువనేత ఎదుట వాపోయారు. ఉన్నతాధికారుల కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి న్యాయం జరగ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుని తమ భూమిని కాపాడాలని కోరారు. సమస్యను విన్న నారా లోకేష్ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఆరేళ్ల నుంచి గుండె, ఊపిరితిత్తుల వ్యాధితో బాధ పడుతున్నానని, 24 గంటలూ ఆక్సిజన్ సిలిండర్ పైనే ఆధారపడి బతుకుతున్నానని చూచుకొండ శ్రీనివాస రావు యువనేత ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. సాయం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### కరెంట్ బిల్లు సాకుతో వితంతు పెన్షన్ తొలగించారు

విద్యుత్ షాక్ తో రెండు చేతులు కోల్పోయిన తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకు చెందిన తాటిబోయిన రవీంద్ర.. నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కరెంట్ బిల్లు సాకుతో వైసీపీ ప్రభుత్వం తొలగించిన వితంతు పెన్షన్ పునరుద్ధరించాలని తాడే పల్లి మండలం పోలకంపాడుకు చెందిన అనవాయమ్మ, హైమావతి కోరారు. ఎలాంటి ఆధారం లేని తమకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం కాజ గ్రామానికి చెందిన కే.రజిని కోరారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తనకు పెన్షన్ అందించాలని యర్రబాలెంకు చెందిన మువ్వా గంగా భవానికి విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తె వైద్యానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా పట్టిచెరుకూరు మండలం కోవెల మూడికి చెందిన బిరుదు కమలాకరరావు కోరారు. పీజీ చదివిన తాను రాష్ట్ర స్థాయి పారా క్రీడల్లో రాణించా నని, పేదరికంలో ఉన్న తనకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడికి చెందిన షేక్ సల్మా విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నేషనల్ హైవే అథారిటీ అమరావతి యూనిట్‌ను విజయవాడ ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు యూనిట్‌లో కలిపేందుకు ఉత్తర్వులు జారీచేశారని, దీనివల్ల మంగళగిరి యూనిట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు రోడ్డునపడుతున్నారని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది కోరారు. మున్సి పల్, కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వ్యా యామ ఉపాధ్యాయులకు ఫిజికల్ డైరెక్టర్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ పదోన్నతి కల్పించాలని చిత్తూరుకు చెందిన బి.శారద కోరారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఏపీ ఆన్‌లైన్ మండల కోఆర్డినేటర్స్ గా విధులు నిర్వహించిన తమకు ఉద్యోగ అవకాశం, భద్రత కల్పిం చాలని ఏపీ ఆన్‌లైన్ మండల కోఆర్డినేటర్స్ అసోసి యేషన్ ప్రతినిధులు కోరారు. బీటెక్ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని విశాఖకు చెందిన వెల్లూరి అజయ్ పాల్ కోరారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని నారా లోకేష్ వారికి భరోసా ఇచ్చారు.








చైతన్యరథం

### తిరుమలలో శారదా పీఠం ఆక్రమణలు కూల్చేయాలి

- లేదంటే ప్రాణత్యాగానికైనా సిద్ధమే
- సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి హెచ్చరిక

తిరుమల: తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. తిరుమలలోని విశాఖ శారదా పీఠం ఆక్రమణలను ఏపీ సాధు పరిషతు స్వామీజీలు శుక్రవారం పరిశీలించారు. అనంతరం శ్రీనివాసానంద సరస్వతి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో విశాఖ శారదా పీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారని విమర్శించారు. ఇక్కడ ఒక్కరికీ అన్నం పెట్టడం లేదు... పూజలు చేయడం లేదు. 4 అంతస్తులకు అనుమతి ఇస్తే... 6 అంతస్తుల నిర్మాణం చేపట్టారు. గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయించి దోపిడీకి పాల్పడుతున్నారు. 10వేల చదరపు గజాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారు. శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధం" అని శ్రీనివాసానంద సరస్వతి హెచ్చరించారు.

### కంటైనర్ టెర్మినల్ తరలింపును అడ్డుకుంటాం: సోమిరెడ్డి

నెల్లూరు: కృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్‌ను తరలిపోనివ్వబోమని టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. కంటైనర్ పోర్టు తరలింపుతో పది వేల మంది ఉపాధి కోల్పోతారన్నారు. ఎన్డీయే కూటమి ఎంపీలతో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని... రైతులు, ఉద్యోగుల కోసం అవసరమైతే అదానీ కాళ్లు పట్టుకుంటానన్నారు. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించాలంటూ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. టెర్మినల్ పనులు ఆగిపోతే ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయి పోర్టుపై ఆధారపడ్డ కార్మికులు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కోల్పోతారంటూ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆధ్వర్యంలో కంటైనర్ టెర్మినల్ ప్రాంతాన్ని అఖిలపక్ష నేతలు శుక్రవారం పరిశీలించారు. కంటైనర్ పోర్టును పునరుద్ధరించాలని కోరుతూ పోర్టు సీఈవోకు నేతలు వినతిపత్రం అందజేశారు

### ఏసీబీ డీజీగా అతుల్ సింగ్ సీఐడీ ఏడీజీగా అయ్యన్నార్

అమరావతి: ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల్ని ప్రభుత్వం బదిలీ చేసింది. ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఏపీఎస్పీ బెటాలియన్ అదనపు డీజీ గా ఉన్న అతుల్ సింగ్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా నియమించింది. విశాఖ సీపీగా ఉన్న రవిశంకర్ అయ్యన్నార్‌ను సీఐడీ అదనపు డీజీగా, అలాగే... శాంతిభద్రతల అదనపు డీజీ శంకబ్రత బాగ్చిని విశాఖ సీపీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

### వైసీపీకి, రాజకీయాలకు ఆలీ గుడ్ బై

అమరావతి: తెలుగు హాస్యనటుడు ఆలీ వైసీపీకి, రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. ఇప్పటి వరకు ఆయన వైసీపీతో ఉన్న విషయం తెలిసిందే. గత రెండేళ్ల కిందట ఆయనకు అప్పటి సీఎం జగన్.. సలహాదారు పదవిని కూడా ఇచ్చారు. అయితే.. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటును అలీ ఆశించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, ఆయనకు టిక్కెట్ దక్కలేదు. ఇదిలావుంటే.. ఏపీలో వైసీపీ ఘోర పరాజయం తర్వాత.. అలీ తాజాగా శుక్రవారం సెల్ఫీ వీడియో విడుదల చేశారు. దీనిలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. తాను ఇక నుంచి రాజకీయాల్లో ఉండబోనన్నారు. ఏ పార్టీకీ మద్దతుగా పనిచేసేది లేదన్నారు. ఇక, నుంచి కేవలం సినీ నటుడిగా.. సాధారణ పౌరుడిగా మాత్రమే జీవిస్తానని అలీ వెల్లడించారు. గతంలో తాను దివంగత నిర్మాత రామానాయుడు ప్రోత్సాహంతో సినీరంగంలో కుదురుకున్నట్టు తెలిపారు. ఆయన వల్లే ఇంత వాడిని అయినట్టు చెప్పారు. కొన్నాళ్లు టీడీపీలోనే ఉన్నట్టు చెప్పారు.

తర్వాత.. వైసీపీలోకి వచ్చానన్నారు. రాజకీయాలు చేయడానికి కాకుండా.. రాజకీయంగా సేవ చేయాలన్న ఉద్దేశంతోనే తాను వచ్చినట్టు వివరణ ఇచ్చుకున్నారు. అయితే.. ఇప్పుడు మాత్రం తాను రాజకీయాలకు పూర్తి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు అలీ తెలిపారు. సినీ పరిశ్రమ తనకు చాలా మంచి జీవితం ఇచ్చిందని, ఇక నుంచి సినీ రంగంలోనే ఉంటానని చెప్పారు.

# కార్పొరేషన్లు ఖాళీ!

## మంత్రి నారాయణ సమీక్షలో వెలుగుచూసిన వాస్తవాలు

- రూ.14,831 కోట్ల మేర పెండింగ్ బిల్లులు
- కూటమి ప్రభుత్వంపై బకాయిల భారం

అమరావతి: రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ నిధులను గత వైసీపీ ప్రభుత్వం మెత్తం ఊడ్చేసింది. నిధుల కన్నా పెండింగ్ బిల్లులే అధికంగా ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లపై సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి నారాయణ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లలో పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంపై ఆరా తీశారు. మొత్తం 851 బిల్లులకు సంబంధించి రూ.14,831 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు లెక్కల్లో తేలింది. కొన్ని ఖాతాల్లో ఉన్న నిధుల కంటే ఖర్చే ఎక్కువ. నగరాలను వైసీపీ సర్కార్ నిలువునా ముంచేసింది. తద్వారా కూటమి ప్రభుత్వంపై బకాయిల భారం పడింది. కార్పొరేషన్లలో సాధారణ నిధుల కింద చేపట్టిన పనులు, పథకాలకు సంబంధించి రూ.10,232 కోట్ల బకాయిలు ఉన్నట్టు తేలింది. రోడ్లు, డ్రైన్లు, భవనాలు, వీధిలైట్లు, తాగునీటి సరఫరాకు సంబంధించి రూ.246 కోట్లు పెండింగ్ ఉన్నాయి. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం



కింద రూ.2532 కోట్ల పనులు చేయించింది. ఈ బిల్లులు చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.1730 కోట్లు విడుదల చేసింది. వీటిలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ.523 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. మిగిలిన మొత్తం రూ.1206 కోట్లు ఇతర నవరత్నాలకు మళ్లించింది. దీంతో కాంట్రాక్టర్లకు బిల్లులు అందక పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టుపైనా మంత్రి నారాయణ సమీక్షించారు.

### 100 రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు

తాగునీరు, రహదారులు, విద్యుత్ ప్రాజెక్టులపై మున్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ సమీక్షించారు. 24 గంటలపాటు తాగునీరు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైన్‌లలో పూడిక తీయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలకు వచ్చిన నిధులను గత వైసీపీ ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించిదన్నారు. సోమవారం నగర పంచాయితీలపై సమీక్షిస్తానని చెప్పారు. కాగా అన్న క్యాంటీన్‌లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. 100 రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు తెరుస్తామన్నారు. అన్న క్యాంటీన్లకు ప్రస్తుతం స్థల సేకరణ జరుగుతోందని చెప్పారు. టిడ్కో ఇళ్ల పనులు త్వరలో ప్రారంభిస్తా మని మంత్రి నారాయణ తెలిపారు.

# ద్వారంపూడి అడ్డాగా కాకినాడ పోర్టు

## సమీక్షలో మంత్రి నాదెండ్ల ఆగ్రహం

- మాజీ ఎమ్మెల్యే బియ్యం మాఫియా నడిపారని మండిపాటు
- అధికారులు పూర్తిగా సహకరించారని విమర్శ
- ఈ ప్రభుత్వంలో అలాంటివి చెల్లవని హెచ్చరిక
- పోర్టు గోడౌన్లలో బియ్యం గుర్తింపు, సీజ్ చేయాలని ఆదేశం

కాకినాడ: జగన్ సర్కారు హయాంలో కాకినాడలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుతం మాజీగా మారిన ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం కోసం ప్రభుత్వ శాఖలన్నీ పనిచేశాయని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో శుక్రవారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖలో వ్యవస్థాపరమైన లోపాలను అధికారులతో చర్చించారు. గతంలో అధికారుల అలసత్వం కారణంగా చిత్తూరు జిల్లా నుంచి కాకినాడ వరకు గ్రీన్ ఛానల్ ద్వారా వేలాది లారీల రేషన్ బియ్యం కాకినాడ పోర్టుకు చేరిందని ఆరోపించారు. కాకినాడ పోర్టును అడ్డాగా చేసుకుని ద్వారంపూడి కుటుంబం రాజ్యమేలిందన్నారు. అక్రమంగా బియ్యాన్ని ఎగుమతి చేస్తూ ద్వారంపూడి ఓ ప్రత్యేక మాఫియాను నడిపించారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో అలాంటివి చెల్లవని, అధికారులు పద్ధతులు మార్చుకోవాలని మంత్రి తీవ్రంగా హెచ్చరించారు. సమావేశం అనంతరం అధికారులతో కలిసి పోర్టును పరిశీలించారు. కాకినాడ పోర్టు వద్ద బియ్యం గోదాముల్లో మంత్రి తనిఖీలు నిర్వహించగా రెండు గోదాముల్లో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. రెండు గోదాముల్లో కలిపి 4,700టన్నుల రేషన్ బియ్యం గుర్తించిన మంత్రి సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ద్వారంపూడి ప్రధాన దందా బియ్యం స్మగ్లింగ్. గత ఐదేళ్ల కాలంలో కాకినాడ పోర్టు నుంచి ఆయన ఎంత మొత్తంలో బియ్యం స్మగ్లింగ్ చేశారో చెప్పడం



కష్టం. బియ్యానికి సంబంధించి ప్రతి అంశం రాష్ట్రంలో ద్వారంపూడి గుప్పిట్లోనే ఉంటుంది. రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడిగా ఆయన తండ్రే ఉన్నారు. ఇప్పుడు ఆ వ్యవహారాలన్నీ బయటకు తీస్తున్నారు. పౌర సరఫరాలశాఖా మంత్రిగా నాదెండ్ల బాధ్యతలు చేపట్టిన వెంటనే బియ్యం అక్రమరవాణాపై దృష్టి సారించారు. తాజాగా కాకినాడ పోర్టులోఉన్న బియ్యం గొడౌన్లను సీజ్ చేయించారు.

# తిరుమలలో దర్శనాల దందా!

- ఒకేసారి 54 మందికి వీఐపీ బ్రేక్ దర్శనం
- వెలుగులోకి పెద్దిరెడ్డి సిఫార్సు లేఖ
- రోజా, చెవిరెడ్డి దోపిడీకి అంతే లేదు

తిరుమల: లిప్త మాత్రం తిరుమల శ్రీవారి దర్శనం లభిస్తే చాలని పరితపించే దేవదేవుని భక్తులు వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని మరీ తిరుమల గిరులకు క్యూ కడుతుంటారు. అంత పవిత్రమైన శ్రీవారి దర్శనాన్ని వైసీపీ నాయకులు దోపిడీకి మార్గంగా మార్చుకున్నారు. వైసీపీ హయాంలో దేవుడ్ని ఎలా దోచుకున్నారో విజిలెన్స్ బయటకు తీస్తోంది. మిగతా విషయాలు పక్కన పెడితే అసలు దర్శనం పేరుతో ఏ విధంగా దోపిడీ చేశారనేది పత్రాలతో సహా బయటకు వస్తోంది. టీటీడీ కొత్త ఈవో శ్యామలరావు విజిలెన్స్ బృందాలతో జరిపిస్తున్న విచారణలో ప్రజాప్రతినిధుల పేర్లతో వచ్చిన సిఫారసు లేఖలు వెలుగులోకి వస్తున్నాయి. వైసీపీ హయాంలో మంత్రులుగా ఉన్న చిత్తూరు జిల్లాకు చెందిన రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు, అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి.. తమ వారికి లెక్కకు మించిన సిఫారసు లేఖలు ఇచ్చినట్టు తాజాగా విజిలెన్స్ విభాగం గుట్టును బయట



పెట్టింది. రోజా అయితే.. స్వయంగా తనతో పదుల సంఖ్యలో భక్తులను తీసుకువెళ్లి శ్రీవారిని దర్శించుకున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే.. తాజా విచారణలో బ్రేక్ దర్శనం పేరుతో ఆమె వందల కొద్దీ సిఫారసు లేఖలు ఇచ్చారని తెలిసింది. ఇక, మరో కీలక నేత, అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వీఐపీ బ్రేక్ దర్శనంలో ఒకేసారి 54 మందిని శ్రీవారి దర్శనానికి పంపిన వ్యవహారం తాజాగా బయటకు వచ్చింది. తాను పంపిన వారిని దర్శనానికి అనుమతించాలంటూ ఆయన రాసిన సిఫారుసు లేఖను టీడీపీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. మరోవైపు ఈ బ్రేక్ దర్శనం స్కాంతోపాటు శ్రీవాణి ట్రస్ట్ టికెట్ కుంభకోణంపైనా టీటీడీ విజిలెన్స్ విచారణ ప్రారంభించింది. కొద్ది రోజుల కిందట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక్క లేఖ మీద వంద మందిని వీఐపీ దర్శనానికి పంపించిన సిఫారసు లేఖ వెలుగు చూసింది. తాజాగా పెద్దిరెడ్డి కూడా అలాంటి లేఖలు రాసి వందల మందిని దర్శనానికి పంపించారు. ఇలాంటి దందాలు లెక్కలేనన్ని సాగాయని ఇదో వ్యాపారంగా అనేక మంది మార్చుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రి రోజా కూడా ఈ దందాలో ఉన్నారు. ఆమె దర్శనాలను ఎలా అమ్ముకున్నారో లెక్కలు బయటకు తీస్తున్నారు. మామూలుగా వీఐపీ దర్శన టిక్కెట్ పదివేలు కాగా ఆ మొత్తాన్ని నేతలు వసూలు చేసుకుని భక్తులను దర్శనాలకు పంపుతున్నారు. ఇలా రోజుకు ఎంత మందిని పంపారన్నది లెక్కలు తీస్తున్నారు. ఎవరెవరు పంపారు.. అన్న వివరాలు సేకరిస్తున్నారు. రోజాతో పాటు దర్శనానికి ఎంత మంది వచ్చారు.. అనే వివరాలు కూడా వెలుగులోకి తెస్తున్నారు. దాదాపుగా ప్రతి వారం రోజా దర్శనానికి వచ్చేవారు. ఇలా మొత్తం దర్శనాల పేరుతోనే దోపిడీ చేసినట్లుగా గుర్తించారు. తిరుమలలో బయటపడబోయే దందాలు సంచలనం సృష్టిస్తాయని టీటీడీ వర్గాలు చెబుతున్నాయి.

# ఏయూ వీసీ రాజీనామా!

- ద్రవిడ, కృష్ణా, ఎస్కేయూ, సింహపురి వర్శిటీల వీసీలు కూడా అదే బాటలో
- ఏయూ ప్రతిష్టను దిగజార్చారని ఎమ్మెల్యే గంటా ఆగ్రహం

విశాఖ: మాజీ సీఎం జగన్‌కు కరడుగట్టిన భక్తుడిలా వ్యవహరించిన ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ స్టీఫెన్‌సన్ తమ పదవులకు రాజీనామా చేశారు. ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ కిశోర్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా కుప్పం ద్రవిడ వర్సిటీ వీసీ కొలకలూరి మధుజ్యోతి, మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయ వీసీ గొల్లా జ్ఞానమణి, అనంతపురం ఎస్‌కే యూనివర్శిటీ వీసీ హుస్సేన్‌రెడ్డి,నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్శిటీ వీసీ సుందరవల్లి కూడా పదవులకు రాజీనామాలు చేశారు. కాగా గత ఐదేళ్లలో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి యూనివర్సిటీని భ్రష్టు పట్టించారంటూ విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.అంతేకా కుండా, వీసీ ఛాంబర్‌ను, వర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని, వైసీపీ పెద్దల కనుసన్నల్లోనే పనిచేశారనే అభియోగాలు ఉన్నాయి. వర్శిటీ ప్రాంగణంలో గాంధీ విగ్రహం పక్కనే వైఎస్సార్ విగ్రహం పెట్టించి యూనివర్శిటీని వైసీపీ అడ్డాగా మార్చేశారు. దేవాలయం లాంటి పవిత్రమైన విద్యా సంస్థను ఫక్తు రాజకీయ కేంద్రంగా మార్చేశారు. వైసీపీ గెలుపు కోసం పరిశోధక విద్యార్థులను సైతం పయోగించుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా తన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో పెట్టేందుకు నిరాకరించారు. పలు ఆరోపణల నేపథ్యంలో వీసీ శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు.

### యూనివర్శిటీ ప్రతిష్టను దిగజార్చారు: గంటా

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మరో సారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రమాణాలను, ప్రతిష్టను జగన్ దిగజార్చారని విమర్శించారు. వైస్ ఛాన్సలర్‌గా కరుడు గట్టిన వైసీపీవాది ప్రసాదరెడ్డిని నియమించి ఈ గడిచిన ఐదేళ్లలో యూనివర్శిటీ ప్రతిష్ఠను అమాంతం దిగజార్చారని దుయ్యబట్టారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉండేదన్నారు. విద్యా ప్రమాణాల పరంగా ఎక్కడకు వెళ్ళినా ఆంధ్రా యూనివర్సిటీ పట్టా అంటే చాలా విలువనిచ్చే వాళ్లని.. ఇప్పుడు ఆంధ్రా యూనివర్సిటీ ప్రతిష్ఠను మసకబారేలా చేశారని ఫైర్ అయ్యారు.విద్యా ప్రమాణాలు పడిపోయాయని.. విద్యలో నాణ్యత ఎప్పుడూ లేనంతగా దిగజారిపోయేలా చేశారన్నారు. వైసీపీ సర్కార్ నియమించిన వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి.. కరడు గట్టిన వైసీపీ నాయకుడిలా, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ యూనివర్సిటీని భ్రష్టు పట్టించాడని పేర్కొన్నారు. వైస్ ఛాన్సలర్ అయ్యాక ప్రసాదరెడ్డి యూనివర్సిటీలో బహిరంగంగా జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి పుట్టినరోజు వేడుకలు, పార్టీ కార్యకలాపాలు చేయడం మొదలు పెట్టేశారన్నారు. విద్యా సంస్థల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయకూడదని ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే వారిపై పోలీసు కేసులు పెట్టించి వేదింపులకు గురి చేసేవారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రూ.100 కోట్ల రూసా నిధులను దారి మళ్లించి అస్తవ్యస్తం చేశారని గంటా మండిపడ్డారు.



ల్యాబ్‌లు, ఈ-క్లాస్ రూమ్‌లు, రీసెర్చ్, విద్యా ప్రామాణికత పెంచడంకోసం ఇచ్చిన రూ.100కోట్ల నిధులన్నింటిని భవనాల నిర్మాణానికి, ప్రహరీ గోడలు కట్టడానికి, చెట్లు కొట్టడానికి, సెక్యూరిటీ వంటి పనులకు మళ్లించి దుర్వినియోగం చేశారన్నారు.ఏ విభాగం లోనూ ఒక్క ల్యాబ్‌ను కూడా అధునీకరించలేదని దుయ్యబట్టారు.

### రిజిస్ట్రార్ స్టీఫెన్ బాగోతం కూడా అంతే..!

ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో సాధారణ లెక్చరర్‌గా ఉన్న స్టీఫెన్ ఎంసీఏ చదివారు. అలాంటి వ్యక్తిని తీసుకువచ్చి నిబంధనలకు వ్యతిరేకంగా అంబేద్కర్ సెంటర్‌లో ప్రొఫెసర్‌గా నియమించారు. ఆ సమయంలో స్టీఫెన్ ఆంధ్రాయూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఆయనే సభ్యుడిగా ఉంటూ ఆయన నియామకం ఫైల్‌పై ఆయనే సంతకం చేసుకోవడం విడ్డూరమన్నారు. కేవలం స్టీఫెన్ కోసమే ట్రాన్స్ డిసిప్లినరీ రిసెర్చ్(టీడీఆర్) హబ్‌ను ఏర్పాటుచేసి ఆయన్ని డీన్‌గానియమించారని గంటా విమర్శించారు. నిబంధనలను తుంగలోకి తొక్కి ఈ హబ్ ద్వారా పీహెచ్‌డీ సీట్లు ఇచ్చారని, టీడీఆర్ హబ్ యూనివర్సిటీ భవనాలను ప్రైవేట్ సంస్థలకు ఇష్టానుసారంగా లీజుకు ఇచ్చేశారని గుర్తు చేశారు. అర్హతలున్న ఎంతోమంది ప్రొఫెసర్లు ఆంధ్రా యూనివర్సిటీలో ఉండగా ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసిన స్టీఫెన్‌ను రిజిస్ట్రార్‌గా నియమించేలా చేయడం వైస్ ఛాన్సలర్ అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు.

### అర్హులను వదిలేసి రిటైర్ ఉద్యోగులకు పునరావాసం

ఆంధ్రా యూనివర్సిటీలో అర్హతలున్న అనేకమంది ఉద్యోగులుండగా రిటైర్ అయిన తనకు ఇష్టులైన మాజీలకు అత్యున్నతమైన పదవులను కట్టబెట్టారంటూ గంటాదుమ్మెత్తిపోశారు.ఆదేవిధంగా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా నచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చే శారని గంటా ఆరోపించారు. పేపర్ నోటిఫికేషన్ ఇవ్వకుండా, ఎలాంటి రిక్రూట్మెంట్ విధానం లేకుండా తనకు కావాల్సిన 150 మందిని ప్రొఫెసర్ ఆన్ ప్రాక్టీస్, అనుబంధ ప్రొఫెసర్లుగా నియమించుకుని నెలకు రూ.80వేల నుంచి లక్ష రూపాయల చొప్పున జీతాలిస్తున్నారని మండిపడ్డారు.

కంప్యూటర్ సైన్స్ విభాగంలోనే ఈ కోటాలో ఏకంగా 30 మందిని నియమించినట్లు తెలిపారు.యూ జీసీ నిబంధనలు వ్యతిరేకంగా ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్లను డీన్లుగా, వార్డెన్లుగా, డిపార్ట్మెంట్ హెడ్లుగా, బోర్డు ఆఫ్‌స్టడీస్ ఛైర్మెన్లుగా పదవులు పంచేశారంటూ గంటా దుమ్మెత్తిపోశారు. అయితే, రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకొచ్చి.. దేశంలో నంబర్‌వన్ యూనివర్సిటీగా తీర్చిదిద్దడం తథ్యమని ఈ సందర్భంగా గంటా పేర్కొన్నారు.

# పిన్నెల్లి అరెస్ట్‌తో మాచర్లకు స్వేచ్ఛ

- ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న జనం
- పిన్నెల్లి సోదరుల అరాచకాలకు లెక్కలేదు
- పాపం పండటంతో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి జైలుకు
- సోదరుడిని కూడా అరెస్ట్ చేయాలి
- పల్నాడు టీడీపీ నేతల ధ్వజం

అమరావతి(చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టయి జైలుకు వెళ్లటంతో పల్నాడు జిల్లా మాచర్ల ఊపిరి పీల్చుకుంటోందని టీడీపీ నేతలు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు శుక్రవారం మీడియాతో మాట్లాడారు.

### మాచర్లకు స్వేచ్ఛ: కొమ్మాలపాటి

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలుకు వెళ్లటంతో ప్రస్తుతం ఆ నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నారని కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఏం జరుగుతుందో,ఎవరి మీద కేసు పెడతారో, ఎలాంటి అరాచకాలు జరుగుతాయో అని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. కూటమి విజయంతో పల్నాడు జిల్లా ప్రజలు ఉత్సవాలు జరుపుకుంటున్నారు. మాచర్ల ప్రజలకి నేడు స్వాతంత్రం వచ్చింది. స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారు. పిన్నెల్లి అరెస్టు ఆనందదాయకం. పిన్నెల్లిని అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నాయకులు చెప్పడం అభూత కల్పన మాత్రమే. పిన్నెల్లి,ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి చేసిన అన్యాయాలు, అక్రమాలు అన్నీ ఇన్ని కావు. అక్రమ మైనింగ్‌తో కోట్లు గడించారు. పిన్నెల్లి చేసిన అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలు అన్నింటినీ బయట పెడతాం. ప్రజా



స్వామ్య విలువలను కాపాడాల్సిన ఎమ్మెల్యే పిన్నెల్లి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలప్పుడు ఒక నియంతలా వ్యవహరించారు. ప్రభుత్వాదాయానికి గండి కొట్టి అక్రమంగా లెక్కలేనన్ని ఆస్తులు సంపాదించుకున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే రౌడీలతో దౌర్జన్యాలు చేయించారు.పిన్నెల్లి అరెస్టు సందర్భంగా టీడీపీ యువ నాయకుడు ముందుకొస్తే అతనిపైన కూడా దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. పల్నాడు జిల్లా ప్రజలు విశ్వసనీయతకు మారుపేరు.అలాంటి వారిని ఇబ్బందిపెట్టారు. గత ఐదేళ్లు వైసీపీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ధర్మమే నిలుస్తుంది. అందుకు నిదర్శనం టీడీపీ గెలవడమే. ఇకమీదట వైసీపీ నాయకుల ఆటలు సాగవు. వైసీపీ అధ్యాయం ముగిసింది. ఇక వైసీపీ నాయకులు తోకముడవాల్సిందేనని కొమ్మాలపాటి స్పష్టం చేశారు.

### ఎంతో మంది ప్రాణాలు తీశారు: చదలవాడ

అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలకు వైసీపీ నాయకులు చిరునామాగా ఉండేవారని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ ఐదేళ్లు పల్నాడు గడ్డమీద గుట్కా, గంజాయి, డ్రగ్స్ మాఫియా రాజ్యమేలింది. వైసీపీ ఎమ్మెల్యేలు, వారి మంత్రులు దీనికి నాయకులుగా ఉన్నారు. జగన్, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు ఏనాడూ ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ప్రయత్నించలేదు. పల్నాడు జిల్లాలో ఈ ఐదేళ్లుగా ఎంతో మందిని పొట్టన పెట్టుకున్నారు. చంద్రయ్య, పెద్దకోటయ్య, జల్లయ్య ఇలా ఎంతో మందిని పొట్టన పెట్టుకున్నారు.అనేక మందిపై హత్యాప్రయత్నాలు జరిగాయి. వైసీపీ నాయకులకు భయపడి పల్నాడు జిల్లాను వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఇన్ని దారుణాలు జరుగుతున్నా.. నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంచి, చెడుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. టీడీపీ వారి ఇళ్ళపైకి వైసీపీ మూకలను కిరాయి గుండాలను పంపించి దాడులు చేయించారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని పరిపాలన సాగించారు. వీటన్నింటిపై ప్రజల్లో నెలకొన్న ఆగ్రహం కారణంగానే మాచర్లలో ఇటీవలి ఎన్నికల్లో టీడీపీకి భారీమెజార్టీ వచ్చింది. ఎన్నికలప్పుడు రెంట చింతల మండలం పాల్వాయిలో ఏవీఎం ధ్వంసం చేశారు. అడ్డుకున్న టీడీపీ ఏజెంట్‌పై దాడికి దిగారు. తరువాత ఒక మహిళపై దాడిచేశారు. కారంపూడిలో సీఐ నారాయణస్వామిపై హత్యాయత్నం చేశారు. ఈ కేసుల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని అరెస్ట్ చేశారు. గెలిచిన ఎమ్మెల్యేలు నీతి, నిజాయితీతో ఉండి ప్రజలకు అండగా నిలవాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. అందుకు కలిసికట్టుగా కలిసి పనిచేయాలని చదలవాడ అన్నారు.

### అధికారం అండగా దోపిడీ: జీవీ

కోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలుకెళ్లాడని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గత ఐదు సంవత్సరాలు ప్రజలిచ్చిన అధికారాన్ని దోపిడీకి ఉపయోగించుకున్నారు.అనేకమంది తెలుగుదేశం కార్యకర్తలను హత్య చేయడమే కాకుండా చనిపోయిన వాళ్ళ బంధువులను కూడా కేసుల్లోఇరికించి మరిన్ని పాపాలు చేశారు. అనేకచోట్ల భూములు కబ్జాలు చేశారు. లిక్కర్ మాఫియాగా ఏర్పడి యథేచ్ఛగా దోచుకున్నారు. పిన్నెల్లి సోదరులు చేయని నేరాలు, ఘోరాలు దోపిడీలు లేవు. వారిని పల్నాడు ప్రజలు నరరూప రాక్షసులుగా చూశారు. చేసిన పాపాలు పండటంతో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పారు.

గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని, పోలీసుల చేత చట్టాన్ని తుంగలో తొక్కించారు. అనేక తప్పులు చేయించారు. టీడీపీ నాయకుల పైన దాడులు చేయించారు. విధ్వంసాలు సృష్టించారు. దోపిడీ, దౌర్జన్యాలు చేశారు. ప్రజల్ని హింసించారు. ఈ దుర్మార్గులకు ప్రజా కోర్టులో శిక్ష పడింది. వీరు చేసిన నేరాలన్నింటినీ వెలికి తీసి వీరిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి నరరూప రాక్షసులను వదలకూడదు. వీరందరూ జైళ్ళల్లో ఉండాలి. సహకరించిన అధికారులను కూడా వదలకూడదు. విచారణ జరిపించి తప్పు చేసిన అధికారులను చట్టప్రకారం శిక్షించాలి.పిన్నెల్లితో పాటు అనేక అక్రమాలు చేసిన అతని తమ్ముడు వెంకట్రామిరెడ్డిని కూడా వెంటనే అరెస్టు చేయాలని జీవీ డిమాండ్ చేశారు.

# జగన్ కాపాడకుంటే పిన్నెల్లి పాపాల పుట్ట ఎప్పుడో పగిలేది

## - రౌడీలకు రోజులు చెల్లాయనడానికి పిన్నెల్లి అరెస్టే సంకేతం: ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట (చైతన్యరథం):** పల్నాడులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని పెంచి పోషించింది, ఇంతకాలం కాపాడింది మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే అని మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రభుత్వం మారడంతోనే రాష్ట్రంలో రౌడీ మూకలకు కాలం చెల్లిందనడానికి పిన్నెల్లి అరెస్టుతో సరైన సంకేతం పంపినట్టైందన్నారాయన. ప్రజలందర్నీ భయం గుప్పిట్లోకి నెట్టి, ఆ భయమే పెట్టుబడిగా వేలకోట్లు సంపాదించుకుని, ఎంతోమంది తెలుగుదేశం పార్టీ వారి రక్తం కళ్లచూసినా రాక్షసుడు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అని ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాలను చూస్తున్న తనకే గత అయిదేళ్లుగా మాచర్ల నియోజకవర్గంలో నెలకొన్న దారుణ పరిస్థితులు భీతి కలిగించాయన్నారు. అంతగా నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించిన ప్రజాప్రతినిధిని చరిత్రలో చూడలేదన్నారు. శుక్రవారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి



పుల్లారావు మీడియాతో మాట్లాడుతూ... మాచర్ల కేంద్రంగా పిన్నెల్లి నిర్మించిన నేరసామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలించడానికి ఇక సమయం ఆసన్నమైందన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు దెబ్బతో పల్నాడు ప్రాంత వైసీపీ నేతలతో పాటు ఇంతకాలం జగన్ అండ తో చెలరేగిపోయిన రౌడీలందర్నీ వణుకు మొదలైందన్నారు. వెయ్యి గొర్లను తిన్న రాబందు కూడా ఒక్క గాలివానతో కొట్టుకుని పోక తప్పదని, అలానే ప్రభంజనం లాంటి విజయంతో రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వంతో పిన్నెల్లి మాఫియా ఆటకట్టిందని ఆయన చురకలు వేశారు. పరారీలో ఉన్న పిన్నెల్లి సోదరు వెంకటరామిరెడ్డి, వాళ్ల చేతుల్లో ఆయుధాల్లా పని చేసిన చేసిన తురకా కిషోర్ ముఠానూ సాధ్యమైనంత త్వరగా పట్టుకోవాలని, పల్నాడులో పూర్తి స్థాయి ప్రశాంత పరిస్థితులు నెలకొల్పడంతో అదే కీలకమని ప్రత్తిపాటి సూచించారు. నిజానికి పిన్నెల్లి అయిదేళ్లుగా ఎన్నో నేరాలు, ఘోరాలు చేసినా బీసీ నాయకుడు తోట చంద్రయ్య హత్య రోజు నుంచే పిన్నెల్లి రాజకీయ పతనం ప్రారంభమైందన్నారు.

అసలు ఇలాంటి వ్యక్తికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండడానికే ఏమాత్రం అర్హతలేదన్నారు. బాధి తులపైనే ఎదురుకేసులు పెట్టించి దోచుకున్న పిన్నెల్లి ముఠా వేళ్ల కత్తిరింపుతోనే ప్రశాంత పల్నాడు సాధ్యమని, ఇంతకా లం అతడి దురాగతాలకు అండగా నిలిచిన పోలీసు సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు ఉన్నతాధికారులను ప్రత్తిపాటి పుల్లారావు కోరారు.



తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాస్ ను అభినందించిన పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తదితరులు.



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావుకు పూల బొకె ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ తదితరులు.

# వైసీపీ విధ్వంసక పాలనపై ఎదురొడ్డి పోరాడిన ధైర్యశాలి మండవ రమ్యకృష్ణ

- పెద్దఆవుటపల్లిలో ఉంగుటూరు తెలుగుమహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ అంత్యక్రియలు
- నివాళులర్పించిన కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు తదితరులు



**ఉంగుటూరు (చైతన్యరథం):** మహారాష్ట్రలోని షిరిడిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉంగుటూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ భౌతికకాయాన్ని ఆమె స్వగ్రామం పెద్దఆవుటపల్లిలోని స్వగృహానికి శుక్రవారంఉదయం కుటుంబసభ్యులు తరలించారు. ఈ సందర్భంగా అమె భౌతికకాయాన్ని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, గన్నవరం నియోజకవర్గ టీడీపీ నేత యార్లగడ్డ సతీష్, రాష్ట్ర టీడీపీ నాయకులు చిరుమామిళ్ళ సూర్యం, బచ్చుల సుబ్రహ్మణ్యం (బోసు), దొంతు చిన్నా, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మండల టీడీపీ నాయకులు ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, దయాల రాజేశ్వరరావు, జాస్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ రైతు సంఘాల నేతలు గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, కొండేటి వెంకటేశ్వరరావు, గూడవల్లి నరసింహారావు, కలపాల కిరణ్, రాష్ట్ర తెలుగు మహిళా నేతలు మూల్పూరి సాయి కళ్యాణి, మండవ లక్ష్మీ, జిల్లా తెలుగుమహిళా నేతలు తలశిల స్వర్ణలత, పొదిలి లలిత, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, మండల తెలుగు మహిళా నేతలు నెక్కంటి శ్రీదేవి, చిక్కవరపు నాగమణి, గరికపాటి నాగలక్ష్మి తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు మండవ రమ్యకృష్ణ భౌతికకాయం పై తెలుగుదేశం పార్టీ జెండా ఉంచి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దఆవుటపల్లి నుండి కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ... సాధారణ కుటుంబం నుండి వచ్చిన మండవ రమ్యకృష్ణ గత వైసీపీ ప్రభుత్వంలో ఆమెపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బెదరకుండా, కుటుంబాన్ని విడిచి వీరోచితంగా పోరాటం చేసిందన్నారు. కృష్ణాజిల్లాలో, గన్నవరం నియోజకవర్గంలో, తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని తెలుగు మహిళలకు ఆదర్శంగా నిలిచారని, ఆమె మరణం గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చే యువ మహిళా కార్యకర్తలు, నిజాయితీగా, పట్టుదలతో పనిచేసి తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి తద్వారా గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# అండగా ఉంటా.. అందుబాటులో ఉంటా..

- కష్టం ప్రజల గడప చేరకుండా తోడుగా నిలుస్తా
- పెదపారుపూడి మండలం విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న వర్ల కుమార్ రాజా

**పామర్రు (చైతన్యరథం):** నన్ను గెలిపించి చట్టసభలకు పంపించిన ప్రజల్ని గెలిచి తీరే వరకు విశ్రమించక పనిచేస్తానని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. పెదపారుపూడి మండలం గోపువానిపాలెం, మద్రివాడ, యలమర్రు, చిన్నపారుపూడి, గ్రామలలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. దశాబ్దాలుగా టీడీపీ గెలుపు కష్టం అనుకునే నియోజకవర్గంలో ఈ స్థాయి మెజారిటీ కపించిన ప్రజలకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలను అని అన్నారు. పాదయాత్రలో నియోజకవర్గంలోని సమస్యలన్నీ చూశాను. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని తెలుసుకున్నాను. ఆ సమస్యలన్నీ పరిష్కరించి.. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మోడల్ నియోజకవర్గంగా మార్చి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని నాశనం చేశాడు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా వారిని గాలికి వదిలేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్ల కుమార్ రాజా దంపతులు, వర్ల రామయ్య,



జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తాడిశెట్టి నరేష్ పాల్గున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తాడిశెట్టి నరేష్, మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్, మండల కార్యదర్శి మసిముకు రాంబాబు, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు సూరపనేని సత్యనారాయణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటనారాయణ, మద్రివాద సర్పంచ్ ఫ్రాన్సిస్, గోపువానిపాలెం సర్పంచ్ భూషయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు,బిజెపి నాయకులు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అన్నాక్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల (చైతన్యరథం):** పట్టణంలో వైసీపీ ప్రభుత్వం ఆపేసిన ఎన్టీఆర్ అన్నాక్యాంటీన్ నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో పేదవాడికి 5 రూపాయలకే అన్నం పెట్టే ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్లను మూసివేసి వారి పట్ల నిర్లక్ష్యం వహించి, అన్నా క్యాంటీన్లనే ఆపేశారని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు అన్నారు. మరల టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నాక్యాంటీన్లను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..

# ప్రజలతో ఉద్యోగులు స్నేహపూర్వకంగా మెలగాలి

## - వార్డు సచివాలయ ఉద్యోగులతో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ప్రభుత్వ సేవలను పొందడానికి వార్డు సచివాలయానికి వచ్చే ప్రజలతో అక్కడి ఉద్యోగులు స్నేహపూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందించాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వారికి సూచించారు.శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని పటమటలోని 14వ డివిజన్ అంబేద్కర్ నగర్ లోని 283 వార్డు సచివాలయాన్ని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా పరిశీలించారు. అక్కడి ఉద్యోగులతో పాటుగా అక్కడకు వచ్చిన ప్రజలతో కూడా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడారు.



# బీసీలకు మరోసారి పట్టంకట్టిన చంద్రబాబు

**- రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి గళ్లా మాధవి శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ యాదవ్ ను నియమించి చంద్రబాబు నాయుడు మరోసారి బీసీలకు పట్టంకట్టారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన పల్లా శ్రీనివాసరావుకి ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు శాలువా కప్పి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



**తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం పలికిన గళ్ళా మాధవి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కృష్ణానగర్ రామానుజకూటంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌కు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి సాదరస్వాగతం పలికారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి బీసీ విభాగం నేతల అభినందనలు



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావుని రాష్ట్ర కార్యాలయంలో గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి దుశ్శాలువతో సన్మానించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరరావు, జోన్ 3 కోఆర్డినేటర్ తమ్మిశెట్టి రమాదేవి, రాష్ట్ర, జిల్లా బీసీ విభాగం నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అల్లా దయ పల్లా శ్రీనివాసరావుకు ఉండాలి

**- టీడీపీ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన పల్లా శ్రీనివాసరావును టీడీపీ కేంద్ర కార్యాలయ ఆహ్వాన కమిటీ సభ్యులు, రాష్ట్ర మాజీ హజ్ కమిటీ డైరెక్టర్ హాజీ హసన్ భాష, టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ తాజుద్దీన్, అబ్దుల్ మతీన్, షేక్ ఖలీల్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దువా చేపట్టి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పల్లా శ్రీనివాసరావును ఆశీర్వదించారు. వారి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను కోరుకున్నారు. ప్రభుత్వానికి కార్యకర్తలకు వారధిగా పల్లా శ్రీనివాసరావు ఉండి... 2029 ఎన్నికల్లో కూడా టీడీపీ జెండా ఎగురవేసేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# మోడల్ బస్టాండ్‌గా తీర్చిదిద్దుతాం..

**- ఆర్టీసీలో పారిశుద్ధ్య మెరుగు చర్యలకు అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**
**- ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం**
**- ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాం**
**- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): ఆర్టీసీ డిపోలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు మోడల్ డిపోగా తీర్చి మోడల్ డిపోగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం ఉదయం ఆయన ఆర్టీసీ బస్టాండ్ సందర్శించి పరిసరాలను పరిశీలించారు. డిపో ఆవరణలో మూత్ర విసర్జన, మరుగుదొడ్ల వద్ద దుర్గంధం వెదలడం, డ్రైనేజీలో మురుగునీరు నిలిచిపోవడం, ప్రయాణికుల మోర్చావిసర్జనకు సరైన సౌకర్యం లేకపోవడం పట్ల ఎమ్మెల్యే అసంతృ వ్యక్తం చేశారు. క్షమించిన పారిశుధ్యన్ని వెంటనే మెరుగుపరచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. డిపో ప్లాట్ ఫామ్ దెబ్బ తినడం, ఆర్టీసీ కార్యాలయానికి బీటల్ వారటం, బస్సులు నిలుపు ప్రదేశంలో నెర్రిలు కొట్టి గుంతలు పడడం గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని ఆర్టీసీ ఉన్న అధికారులను ఆదేశించారు. బస్టాండులో ఆర్టీసీ బస్సులు ఎక్కి ప్రయాణికులకు అభివాదం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిపో ఆవరణలో కనీసం త్రాగునీరు కూడా లేదని ఆయన దృష్టికి తెచ్చారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యం వహించారని, లక్షల రూపాయల కేటాయించి ఆర్టీసీని అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేసిన నాటి పాలకులు మోసం చేశారని అన్నారు. డిపో కి నూతన బస్సుల కేటాయింపు కు కృషి చేస్తానని, డిపో అభివృద్ధికి నిధుల కేటాయింపుకై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, డ్రైనేజీ, డిపో ఆవరణలో మరమ్మత్తు చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ఆర్టీసీ ఉద్యోగులు, గ్యారేజీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. బొల్లాపల్లి మండలంలో బస్సు సౌకర్యం లేని గిరిజన తండాలకు వెంటనే బస్సు సర్వీసులు నడపాలని అధికారులను ఆదేశించారు. వినుకొండ అర్టిసి డిపో అభివృద్ధికి అవసరమైన నిధులకై అంచనాలు తయారు చేయాలని ఆర్టీసీ ఇంజనీరింగ్ శాఖ విభాగానికి సూచించారు. అనంతరం గ్యారేజీ అవరణలో ఎమ్మెల్యే జీవీ అంజనేయులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసరావు, డి ఎం కోటేశ్వరరావు నాయక్, ఆర్టీసీ ఉద్యోగులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో ఏం చేశారు.. లెక్కలన్నీ తీయండి

**- రెండు జిల్లాల డి.ఆర్.డి.ఏ పీడీలు, ఏపిఎంలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**
**- ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే పింఛన్ అందాలి**
**- క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధికారులతో సమావేశం**



రాప్తాడు (చైతన్యరథం): గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో అమలైన పథకాలు, రుణాలు తదితర వివరాలన్నీ బయటకు తీయాలని మాజీమంత్రి రాప్తాడు ఎమ్మెల్యే, పరిటాల సునీత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల డిఆర్డిఏ పీడీలు, ఏపీఎంలతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఒకటవ తేదీ నుంచి పింఛన్ల పంపిణీ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఇంటి వద్దకే ప్రతి ఒక్కరికి పింఛన్ అందాలన్నారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు గత ఐదేళ్లలో అందిన సాయం వారి సమస్యలు ఏంటి అన్న అంశాల గురించి ఆరా చేశారు. మహిళా సంఘాల రుణాలు మంజూరులో జరిగిన అవకతవకల గురించి తెలుసుకుని వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా దారి మళ్లడంపై ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివోఏల పనితీరు గ్రామాల్లో ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వస్తున్నాయన్న అంశాల గురించి కూడా ఆరా తీశారు. మహిళలకు జీవనోపాధులు గత ఐదేళ్లలో ఏం కల్పించారన్నది తెలుసుకున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కోసం ఎలా ముందుకెళ్లాలనే అంశంపై ఒక నివేదిక సిద్ధం చేయాలన్నారు. మండల, గ్రామ సమాఖ్యల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. మరోవైపు తోపుదుర్తి సహకార డైరీ స్థితిగతులు ఏంటన్నది ఆరా తీశారు. మొత్తం అందులో ఎంత మంది మహిళలు పెట్టుబడి పెట్టారు.. ఎప్పుడు వారికి ఇంత సొమ్ము చెల్లించారు.. ఇప్పటి వరకు వారికి ఎలాంటి లబ్ధి కలిగింది...వంటి అంశాలపై సమగ్రమైన రిపోర్టు ఇవ్వాలన్నారు. అలాగే ప్రస్తుతం ఆ డైరీ పరిస్థితి ఏంటి అన్నది కూడా తెలుసుకున్నారు. శుక్రవారం కూడా పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు నాయకులు తరలివచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత

**- 3వ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**



విజయవాడ తూర్పు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికే తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శుక్రవారం పర్యటించారు. డివిజన్లో ప్రజలు అవసరమైన మౌలిక సదుపాయాలు, సమస్యలపై అక్కడి ప్రజలను అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. డివిజన్ లో ఏ సమస్య ఉన్నా వెంటనే తన కార్యాలయంలోని సిబ్బందికి కాని స్థానికంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు కాని తెలియ జేయాల్సిందిగా చెప్పారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటిని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. కాలనీ వాసులు మాట్లాడుతూ.. డివిజన్ లోని పంట కాలువ వెడల్పు ఎక్కువగా ఉందని, పంట కాలువ వెడల్పు తగ్గించి, దాని వెంబడి ఉన్న రోడ్డు వెడల్పు పెంచితే వాహనాల రాకపోకలకు బాగుంటుందని కోరారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ స్పందిస్తూ అధికారులతో ఈ విషయంపై మాట్లాడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, జి.నారాయణరావు, గద్దె రమేష్, నాళం రత్న ప్రసాద్, జి.మోహనరావు, ఎం. కృష్ణప్రసాద్, సీతారామయ్య, వి. కృష్ణ ప్రసాద్, డి. సుబ్బారావు, పి.రమేష్ పలువురు కాలనీ పెద్దలు ఉన్నారు.

చైతన్యరథం

# డ్రగ్స్‌తో.. జీవితానికి ముప్పు





వినోదం కోసం మత్తులో తూగేలా మానసిక స్థితిని మార్చే పదార్థాలు లేదా 'మైకం' వచ్చేలా చేసే పదార్థాలను డ్రగ్స్ అంటారు. ఉదా: కొకైన్, క్రిస్టల్ మెత్, హెరాయిన్, గంజాయి లాంటివి మత్తు తెప్పించే పదార్థాలు. కిక్ కోసమో, థ్రిల్ కోసమో కుర్రాళ్లు దమ్ము కొట్టడం, మందు కొట్టడం లాంటివి ప్రారంభిస్తారు. క్రమంగా ఇవి వదులుకోలేని వ్యసనాలుగా మారుతాయి. సిగరెట్లతోనో.. మద్యంతోనో సరిపెట్టుకోలేని కొందరు.. మరింత థ్రిల్ కోరుకుంటారు.

డ్రగ్స్.. మత్తులో ముంచెత్తుతాయి. భ్రాంతిని కలిగిస్తాయి. ఒకసారి వీటి వలలో చిక్కుకుంటే ఇక అంతే సంగతులు. ఎక్కువగా టీనేజ్‌లో అడుగుపెట్టే కుర్రకారు వీటి ఉచ్చులో చిక్కుకుంటున్నారు. ఇందు లోంచి బయటకు రాలేని వారు అకాల మరణాలకు బలైపోతున్నారు. ఒకప్పుడు మహానగరాలకే పరిమితమై డ్రగ్స్ ఇప్పుడు చిన్న చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయి.



## డ్రగ్స్ ఎప్పటి నుంచి ఉన్నాయంటే..?

డ్రగ్స్- ఇవి మాదకదవ్యాలు. మాదకద్రవ్యాల వాడకం వేలాది సంవత్సరాలుగా మనుషులకు తెలుసు. ఆదిమ జాతులకు చెందిన వారు మత్తును కలిగించే గంజాయి వంటి ఆకులను, ఆకుల పసర్లను, కొన్ని రకాల మొక్కల నుంచి దొరికే గింజలను వాడేవాళ్లు. వీటిని వాడితే విచిత్రమైన తన్మయావస్థ, లేనిపోని భ్రాంతులు కలుగుతాయి. ఆదిమ జాతులకు చెందిన వారు ఇలాంటి అనుభూతినే దివ్యానుభూతిగా, ఇదంతా దైవానికి సన్నిహితం చేసే ప్రక్రియగా అపోహపడేవారు.

పాతరాతి యుగంలోనే- దాదాపు అరవైవేల ఏళ్ల కిందటే మనుషులు మత్తును మరిగినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్ది నాటికి ఈజిప్టు, భారత్ ప్రాంతాల్లో మత్తునిచ్చే సోమరసం, దాదాపు అలాంటిదే అయిన 'హవోమా'వంటి మాదక పానీయాలను మతపరమైన వేడుకల్లో 'దివ్యానుభూతి' కోసం విరివిగా వాడేవారు.

క్రీస్తుపూర్వం 2700 నాటికి మనుషులు గంజాయిని కనుగొన్నారు. ఇది దాదాపు ప్రపంచవ్యాప్తంగా దొరికేది. గంజాయి ఆకులను ఎండబెట్టి, మట్టితో తయారు చేసిన చిలుంలో వేసి, వాటిని కాల్చి, దాని పొగను పీల్చేవారు. ఈజిప్టు, పర్షియా, ఆఫ్రికా, భారత ఉపఖండం, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో ఆ కాలంలోనే గంజాయి వాడకం ఉండేది. భారత ఉపఖండంలోనైతే, గంజాయి పొగ పీల్చడంతో పాటు, పచ్చి గంజాయి ఆకులను నూరి తయారు చేసిన 'భంగు'ను పానీయాల్లో కలిపి సేవించే పద్ధతి కూడా ఉంది. గంజాయిని కనుగొన్న కాలంలోనే ఉమ్మెత్తమొక్కల వేర్లను, 'రుబార్బ్' మొక్కల వేర్లను కూడా మాదకద్రవ్యాలలో వాడటం మొదలైంది. క్రీస్తుపూర్వం మూడో శతాబ్ది నాటికి నల్లమందు వాడకం మొదలైంది. క్రీస్తుశకం పదహారో శతాబ్దిలో కోకా ఆకులను మాదకద్రవ్యంగా కనుగొన్నారు. కోకా ఆకుల నుంచే కొకైన్ తయారు చేస్తారు. చాలావరకు ఆధునిక మాదకద్రవ్యాలకు ప్రాచీన కాలంలోనే కనుగొన్న గంజాయి, నల్లమందు, ఉమ్మెత్త వంటి మొక్కలే దీనికి మూలం.

## అలవాటు పడిన వాళ్లు ఎలా ఉంటారు



డ్రగ్స్‌కు అలవాటు పడినవారు స్థిమితంగా ఉండలేరు ఊరకే ఉద్రేకపడిపోతుంటారు. దేనిపైనా దృష్టి నిలపలేరు. వ్యక్తిగత శుభ్రతను పట్టించుకోరు. ముద్ద ముద్దగా మాట్లాడతారు. వారి వద్ద చిత్రమైన వాసన వస్తూంటుంది. జీవితంలో తగిలే ఎదురు దెబ్బల నుంచి ఉపశమనం కోసం కొందరు.. బతుకులో కొంత ఉత్తేజం కోసం మరికొందరూ డ్రగ్స్ వైపు అడుగులేస్తుంటారు. ఒకటి రెండుసార్లు వాడితే చాలు పూర్తిగా వాటిలో కూరుకుపోతారు. మాదక ద్రవ్యాలపై దాదాపు ప్రపంచదేశాలన్నీ నిషేధం విధిస్తున్నా ..మాఫియా ముఠాల ద్వారా వీటి సరఫరా యథేచ్ఛగా సాగుతోంది.

మాదక ద్రవ్యాల వినియోగానికి సంబంధించి కొందరు తెలుగు సినీ ప్రముఖులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారించింది. దేశంలో మాదక ద్రవ్యాల వినియోగం నానాటికీ పెచ్చరిల్లుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారానికి భారత్ ప్రధాన కేంద్రమని మూడేళ్ల కిందట అంతర్జాతీయ మాదకద్రవ్య నియంత్రణ మండలి (ఐఎన్‌సీబీ) వార్షిక నివేదిక కుండ బద్దలుకొట్టింది.

## డ్రగ్స్ తీసుకున్న వారిని గుర్తించడమెలా..?



మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల ఆకలి తగ్గిపోతుంది. నిద్ర పట్టదు. అల్సర్లు వస్తాయి. జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. నిద్రలో సమస్యలు, మానసిక ఒత్తిడి, మూడ్ స్వింగ్స్, అందరితో పోట్లాటలు చేస్తుంటారు.

చేతులు, కాళ్ళు వణకడం లాంటి లక్షణాలు కనబడతాయి. అంతేకాదు జుట్టు ఎండిపోయినట్టుగా ఉంటుంది. వయస్సు మీరిపోయినట్లు కనిపిస్తారు. మాటలో తడబాటు ఉంటుంది. కళ్ల కింద నల్లని వలయాలు ఏర్పడతాయి. మాదకద్రవ్యాలు తీసుకునే వారికి ఆత్మహత్య చేసుకునే ముప్పు కూడా ఉంటుంది. ఇంజెక్షన్ల ద్వారా తీసుకోవడం వల్ల హెచ్ఐవి లాంటివి వచ్చే ముప్పు కూడా ఉందంటున్నారు నిపుణులు.

# పిన్నెల్లి అరెస్టుతో పల్నాడులో ప్రశాంత వాతావరణం

### - హర్షం వ్యక్తం చేసిన టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (చైతన్యరథం): పల్నాడులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలకు అడ్డుకట్ట పడిందని, పిన్నెల్లి అరెస్టుతో పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొందని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఈవీఎంలను ధ్వంసం చేయడంతో పాటు టీడీపీ కార్యకర్తలపై హత్యాయత్నం చేసిన కేసులో పిన్నెల్లి అరెస్టు అయ్యారని, గత 20 ఏళ్లుగా మాచర్లలో పిన్నెల్లి సాగించిన అక్రమ దందాలు అన్నిఇన్ని కావన్నారు. పిన్నెల్లి పోలింగ్ బూత్ లో చొరబడి ఈవీఎం మిషన్ ను బద్దలు కొడితే గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఈవీఎంలను ధ్వంసం చేశారంటూ పోలీసులు కేసులు నమోదు




చేయడం హాస్యాస్పదమన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజకీయ హత్యలు, దాడులు, దౌర్జన్యాలతో అరాచకాలకు పల్నాడు జిల్లా కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు. నాడు స్థానిక సంస్థల ఎన్నికల నుండి నేటి సార్వత్రిక ఎన్నికల వరకు పల్నాడు ప్రాంతాన్ని పిశాచిలా పట్టిపీడిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడం శుభపరిణామని, సహజ వనరులను నిలువునా దోచుకున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టుతో పల్నాడు గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు. పిన్నెల్లిపై 14కేసులున్నా ఇప్పటివరకు శిక్ష పడకుండా తప్పించుకు తిరిగాడు. చట్టం నుండి నేరస్తులు ఎప్పటికీ తప్పించుకోలేరని పిన్నెల్లి విషయంలో రుజువైంది. ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తూ, ప్రజా తీర్పును అగౌరవపరిచే పిన్నెల్లిని కఠినంగా శిక్షించాలి. అని ప్రవీణ్ కోరారు.

# బైడెన్, ట్రంప్ మాటల యుద్ధం

## ఇద్దరి మధ్య వాడీవేడి చర్చ

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ముఖాముఖి వాడీ వేడిగా జరిగింది. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. ఒకరినొకరు అబద్దాలకోరుగా విమర్శించుకున్నారు. అట్లాంటాలో గురువారం లైవ్ డిబేట్?లో ఇరు పార్టీల అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ లైవ్ డిబేట్ 90 నిమిషాల పాటు హెూరాహెూరీగా సాగింది.

*'ద్రవ్యోల్బణం, ఉద్యోగాల కల్పనలో బైడెన్ ఫెయిల్'*

అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాల కల్పన విషయంలో బైడెన్ ప్రభుత్వంపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. ఈ విషయంలో బైడెన్ విఫలమయ్యారని ఆరోపించారు. అందుకు బైడెన్ సైతం ధీటుగా బదులిచ్చారు. ట్రంప్, తన హయాంలో సంపన్నులకు ప్రాధాన్యం ఇచ్చారని, ఫ్రీఫాల్‌లో ఉన్న ఆర్థిక వ్యవస్థను తనకు అందించారని బైడెన్ ఆరోపించారు. కొవిడ్ మహమ్మారి తర్వాత తన హయాంలో ఉద్యోగాలు బాగా పెరిగాయని అధ్యక్షుడు జో బిడెన్ తెలిపారు. అబార్షన్ల విషయంలో రో వర్సెస్ వేడ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు మద్దతిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యం గురించి వైద్యులు నిర్ణయాలు తీసుకోవాలని, రాజకీయ నాయకులు కాదని అభిప్రాయపడ్డారు.

*'ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టా'*

అమెరికా అధ్యక్ష పదవి నుంచి ట్రంప్ వైదొలిగినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ప్రస్తుతం తాము దాన్ని గాడిలో పెట్టామని జో బైడెన్ డిబెట్‌లో తెలిపారు. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు ఇన్సులిన్ ధర 35 దాలర్లు ఉండగా తమ హయాంలో 15డాలర్లకు తగ్గించామని చెప్పుకొచ్చారు. కాగా బైడెన్‌ను డొనాల్డ్ ట్రంప్ ఫిర్యాదుదారుడిగా



అభివర్ణించారు. దేశం మొత్తం ఆయన వల్ల ఇబ్బంది పడుతోందని ఆరోపించారు. దేశ ప్రజలు, విదేశీ నాయకులు కూడా బైడెన్?ను గౌరవించరని విమర్శించారు.

*అలా జరిగితే ఎన్నికల ఫలితాలను అంగీకరిస్తా : ట్రంప్*

2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను అంగీకరిస్తారా? అన్న ప్రశ్నకు డొనాల్డ్ ట్రంప్ నేరుగా స్పందించలేదు. న్యాయపరంగా, చట్టపరంగా ఎన్నికలు జరిగితే అంగీకరిస్తానని పేర్కొన్నారు. ఈ ప్రశ్నకు బైడెన్ స్పందిస్తూ 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోయారని అన్నారు. అనంతరం దేశవ్యాప్తంగా కోర్టుల్లో అప్పీలు చేసుకున్నారని, ఆ పిటిషన్లకు ఎలాంటి అర్హత లేదనే, ఏ న్యాయస్థానాలు గుర్తించలేదని ఎద్దేవా చేశారు. 2024లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ మళ్లీ ఓడిపోయినా ఆయన దాన్ని అంగీకరిస్తారని తాను అనుకోవడం లేదని చెప్పారు.

*వలసదారులపై బైడెన్ వ్యాఖ్యలు*

వలసదారుల ఉద్యోగాలను బైడెన్ సర్కార్ తొలగిస్తోందని డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అమెరికా నిలవడంలో విదేశీయులు కీలక పాత్ర పోషించారని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు వలసదారులకు బైడెన్ గ్రహాంతరవాసులుగా అభివర్ణించారు.

*'నా కంటే ట్రంప్ మూడేళ్లు చిన్న'*

డిబేట్?లో మోడరేటర్లు ట్రంప్, బైడెన్‌ను వారి వయసు గురించి ప్రశ్నించారు. తన కంటే డొనాల్డ్ ట్రంప్(78) వయసులో 3ఏళ్లు మాత్రమే చిన్నవాడని బైడెన్ అన్నారు. మరోవైపు, బైడెన్ కొడుకు విషయంలో ట్రంప్ మాటల దాడి చేశారు. గన్స్, డ్రగ్స్ విషయంలో బైడెన్ తన కుమారుడిని కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. చివరికి అతడిని అరెస్ట్ కాకుండా కాపాడుకున్నారని ఆరోపించారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ దేశ చరిత్రలో చీకటి రోజుగా డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు.

డొనాల్డ్ ట్రంప్‌నకు అమెరికా ప్రజాస్వామ్యంపై అవగాహన లేదని జో బైడెన్ విమర్శించారు. ట్రంప్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనికే తెలియట్లేదని ఆరోపించారు. నాటో నుంచి అమెరికా వైదొలగాలని ఆయన కోరుకుంటున్నారని అన్నారు. మరోవైపు, తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో విదేశాల్లో ఉన్న అల్ బాగ్దాదీ, సులేమానీ వంటి టెర్రరిస్టులను ఉగ్రవాదులను హతమార్చామని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపడంలో బైడెన్ ఫెయిల్ అయ్యారని ఆరోపించారు.

# పాక్‌లో ఎన్నికలపై విచారణకు అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం



పాకిస్థాన్‌లో జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం చేసింది. దీన్ని రెండు ప్రధాన పార్టీలు దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించాయి. పాక్‌లో ప్రజా స్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలనకు పిలుపునిస్తూ ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. తీవ్ర ఆర్థిక సంక్షోభం, భద్రతా సవాళ్ల మధ్య జీవిస్తున్న పాక్ ప్రజల హక్కుల పరిరక్షణ చాలా కీలకమని తీర్మానం తెలిపింది. నిష్పక్షపాత ఎన్నికలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో అక్కడి ప్రజలకు అమెరికా అండగా ఉంటుందని తెలిపింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సామాన్యుల మెరుగైన భవిష్యత్తు కోసం అవినీతిని అరికడుతూ చట్టబద్ధమైన పాలనను అందించాల్సిన అవసరం ఉందని గుర్తుచేసింది. పాక్ ప్రజాస్వామ్య ప్రక్రియల్లో భాగస్వామ్యం కాకుండా ప్రజలను బెదిరించడం, హింసకు పాల్పడడం, నిర్బంధించడం, ఇంటర్నెట్ పై ఆంక్షల వంటి చర్యలను తీర్మానం ద్వారా అమెరికా తీవ్రంగా ఖండించింది. అమెరికా తీర్మానంపై పాక్ విదేశాంగ శాఖ స్పందించింది. తమ దేశ రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన లేకుండా చేసిన చర్యగా అభివర్ణించింది. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్న తరుణంలో ఇలాంటి తీర్మానం రావడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. రాజ్యాంగ విలువలు, మానవ హక్కులు, చట్టబద్ధ పాలనకు పాక్ కట్టుబడి ఉందని తెలిపింది.

# నేను ఎంతో బాధపడ్డాను: రిషి సునాక్



బ్రిటన్ సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ముమ్మర ప్రచారంలో మునిగి తేలుతున్న నాయకులు.. వ్యక్తిగత విమర్శలకూ దిగుతున్నారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి రిషి సునాక్‌పై ప్రత్యర్థి పార్టీకి చెందిన ఓ నేత జాత్యాహంకార దూషణలు చేయడం చర్చనీయాంశమైంది. ఆయన వ్యాఖ్యలతో తానెంతో బాధపడ్డానని, అవి ఆగ్రహం కూడా తెప్పించాయని సునాక్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా విలేకరులతో మాట్లాడిన ఆయన.. ఆ వ్యాఖ్యలను తన ఇద్దరు కుమార్తెలు వినాల్సి వచ్చిందన్నారు.

"అవి నన్నెంతో బాధించాయి. కోపాన్ని కూడా తెప్పించాయి. ఆ పదాలను పునరావృతం చేయను. రిఫార్మ్ పార్టీ అభ్యర్థులు, ప్రచారకులు జాత్యాహంకార, స్త్రీద్వేష భాషను మాట్లాడుతున్నారు. ఇవి చూస్తుంటే ఆ పార్టీలో సంస్కృతి ఏవిధంగా ఉందో మీకు అర్థమవుతుంది" అని రిషి సునాక్ పేర్కొన్నారు. దక్షిణాసియా ప్రజల సంస్కృతిని ఉద్దేశిస్తూ రిఫార్మ్ పార్టీ ప్రచారకుడు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆ పార్టీ నేత నిగెల్ ఫరేజ్ పలు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉందన్నారు.

దీనిపై నిగెల్ స్పందిస్తూ.. తమ పార్టీ లేదా మద్దతుదారుల్లో కొందరు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు తనకు సంబంధం లేదన్నారు. ఇదిలాఉంటే, జులై 4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న కన్జర్వేటివ్ పార్టీ వెనుకంజలో ఉన్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయి. ప్రతిపక్ష లేబర్ పార్టీకి విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటున్నాయి. రిఫార్మ్ పార్టీ కూడా వందలాది అభ్యర్థులను బరిలో నిలిపింది.

# అమెరికాలో భారత్ విద్యార్థిపై బహిష్కరణ వేటు

### - తప్పుడు పత్రాలు సృష్టించినట్లు గుర్తించిన అధికారులు



తప్పుడు పత్రాలతో అమెరికాలో అడ్మిషన్ పొందిన ఓ భారతీయ విద్యార్థి నాటకం బయటపడింది. స్కాలర్షిప్ కోసం ఏకంగా తన తండ్రి చనిపోయినట్లు ధ్రువీకరణ పత్రం సృష్టించడం గమనార్హం. ఈ విషయాన్ని గుర్తించిన అక్కడి అధికారులు అతడిపై బహిష్కరణ వేటు వేశారు. త్వరలోనే స్వదేశానికి పంపించనున్నారు.

భారత్‌కు చెందిన ఆర్యన్ ఆనంద్.. 2023 ఆగస్టులో పెన్సిల్వేనియాలోని యూనివర్సిటీ ఆఫ్ లేహీలో అడ్మిషన్ పొందాడు. ఈ క్రమంలో తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించాడు. పదో తరగతి పరీక్ష ఫలితాలనూ ఫోర్జరీ చేసిన అతడు.. పూర్తి స్కాలర్షిప్ కోసం అక్రమ మార్గాలను ఆశ్రయించాడు. తండ్రి బతికే ఉన్నప్పటికీ.. ఆయన చనిపోయినట్లు తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించాడు. ఇలా ఏడాది గడిచింది.

ఈ క్రమంలో 'అసత్యాలతోనే నా జీవితం మొత్తాన్ని నిర్మించుకున్నాను' అంటూ సోషల్ మీడియాలో తన గురించి ప్రగల్భాలు పలుకుతూ ఓ పోస్టు పెట్టాడు. పదో తరగతి బోర్డు ఫలితాలను తారుమారు చేసిన తీరు తప్పుడు ధ్రువపత్రాలతో అమెరికా కాలేజీలో చేరిన తీరును పేర్కొన్నాడు. అనంతరం చదువుపై ఆసక్తి కోల్పోవడం, స్కాలర్షిప్ కోసం పరీక్షల్లో మోసాలకు పాల్పడటం, తప్పుడు ఇంటర్న్‌షిప్‌ల గురించి వివరించాడు.

ఈ విషయం అక్కడి అధికారులు దృష్టికి వెళ్లింది. దీంతో జూన్ 12న ఆనంద్‌ను అరెస్టు చేశారు. ఈ కేసులో దాదాపు 20 ఏళ్ల వరకు శిక్షపడే అవకాశం ఉంది. అయితే, యూనివర్సిటీ అధికారుల అభ్యర్థన మేరకు అతడిపై బహిష్కరణ వేటు వేశారు. దీంతో త్వరలోనే అతడు భారత్‌కు తిరిగి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# శ్రీలంకలో 60 మంది భారతీయుల అరెస్టు

ఆన్‌లైన్ ఆర్థిక కుంభకోణాలకు పాల్పడుతున్న ముఠాలో సభ్యులైన 60 మంది భారతీయులను శ్రీలంకకు చెందిన క్రిమినల్ ఇన్వెస్టిగేషన్స్ డిపార్ట్‌మెంట్(సిఐడి) అరెస్టు చేసింది. శ్రీలంక రాజధాని కొలంబో నగర శివార్లలోని మడివేలా, పట్టరముల్లాతోపాటు పశ్చిమ కోస్తా పట్టణం నెగొంబో నుంచి వీరిని గురువారం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు అధికార ప్రతినిధి ఎస్ఎస్‌పి నిహాల్ తల్దువా శుక్రవారం తెలిపారు.

ఈ ప్రాంతాలలో ఏకకాలంలో దాడులు జరిపిన సిఐడి అధికారులు ముఠా సభ్యులను అరెస్టు చేయడంతోపాటు వారి నుంచి 135 మొబైల్ ఫోన్లను, 57 లాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. సోషల్ మీడియా చాటింగ్‌ల కోసం డబ్బు ముట్టచెబుతామని వాగ్దానం చేసి వాట్సాప్ గ్రూపులో చేరేందుకు ప్రలోభపెట్టి తనను మోసం చేశారని ఒక బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు సిఐడి అధికారులు ఈ దాడులు జరిపారు.

నెగొంబోలోని ఒక విలాసవంతమైన భవనంపై జరిపిన దాడిలో కీలక ఆధారాలు లభించడంతోపాటు 13 మంది అనుమానితుల అరె స్టు చేసినట్లు ఆయన చెప్పారు. వారి నుంచి 57 మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. నెగొంబో లో జరిపిన దాడి తదుపరి మరో 19 మందిని అరెస్టు చేశారు. ఈ ముఠాకు దుబాయ్, అఫ్ఘనిస్తాన్‌లో అంతర్జాతీయ సంబంధాలు ఉన్న ట్లు తెలిసింది. బాధితులలో స్థానకులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. ఆర్థిక మోసాలు, చట్టవిరుద్ధ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వంటి వివిధ నేరాలకు ఈ ముఠా పల్పాడినట్లు సిఐడి అనుమానిస్తోంది.

# సెంట్రల్ పెరూ తీరంలో...

# 7.2 తీవ్రతతో భారీ భూకంపం

సెంట్రల్ పెరూ తీరంలో శుక్రవారం భూకంపం సంభవించింది. అతిక్విపా జిల్లాకు 8.8 కిలోమీటర్లు (5.5 మైళ్లు) దూరంలో 7.2 తీవ్రతతో ప్రకంపనలు సంభవించాయని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు సమీప ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేశారు. ప్రారంభంలో తీవ్రత బలంగా ఉండటంతో సునామీ వచ్చే అవకాశం ఉందని అధికారులు మొదట భావించారు. అయితే ఆ తర్వాత తీవ్రత తగ్గడంతో సునామీ హెచ్చరికలను విరమించుకున్నారు. భూకంప కేంద్రానికి సమీపంలోని ప్రాంతాల్లో బలమైన ప్రకంపనలు రావడంతో, స్థానికులు, అధికారులు ఆందోళన చెందారు.

భూకంప ప్రకంపనల కారణంగా సమీప ప్రాంతాల్లోని కొన్ని భవనాలు, రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం పరిస్థితులను అధికారులు క్షుణ్ణంగా గమనిస్తున్నారు. సముద్ర తీరానికి సమీపంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలలు ఎగిసిపడుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని వారు పేర్కొన్నారు. భూకంపం కారణంగా ప్రభావితమైన వారికి సహాయం చేయడానికి అత్యవసర సేవలు సిద్ధంగా ఉన్నాయి. నివాసితులు భద్రతా మార్గదర్శకాలు పాటించాలని అధికారులు కోరారు. పెరూ దేశం దక్షిణ అమెరికా వాయువ్య భాగంలో ఉంటుంది. దీనిలో దాదాపు దాదాపు 33 మిలియన్ల మంది ఉంటారు. భూకంపం సంభవించే ప్రాంతాల్లో పెరూ కూడా ఒకటిగా ఉంది.